# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

గురువారం 23, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు


## రాజన్న హుండీ ఆదాయం I కోటి 82 లక్షలు



2లో..

# రేషన్ కార్డుల.. జాడేదీ..?



- ఏడేళ్లుగా ఎదురు చూపులు
- అర్హులైన రేషన్ కార్డు లబ్ధిదారుల నిరీక్షణ
- సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులు

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** కొత్త రేషన్ కార్డు కోసం చాలా ఏండ్ల నుంచి జిల్లా వ్యాప్తంగా ఎన్నో కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి. ఈ నిరీక్షణ ఎప్పటి వరకు తప్పుతుందోనని అర్హులైన రేషన్ కార్డు లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దారిద్ర్య రేఖకు దిగువగా ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. రేషన్ కార్డు ఆధారంగానే నివాసం, కుల, ఆదాయం ధృవీకరణ పత్రాలు, గృహ నిర్మాణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేర్వేరుగా ఆరోగ్యశ్రీ పీఎంజేపీ పథకాలతో వైద్య సౌకర్యాలు ప్రభుత్వాలు అందిస్తున్నాయి. ఈ పథకాల ప్రయోజనాలు అందాలంటే పేదలకు రేషన్ కార్డు ఉండాలి. కాగా రేషన్ కార్డు లేకపోవడంతో సంక్షేమ పథకాలు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినప్పుడు. చిరునామాలు మారినప్పుడు నియమ నిబంధనల మేరకు వాటిని మార్చుకునే అవకాశం ఉంది. అప్పుడే వారికి అక్కడ నివాసం ఉన్నట్టు స్థానికత లభిస్తుంది. దాని ఆధారంగానే వారికి అన్ని పథకాలు దక్కుతాయి. అవి లేకపోతే అధికారులు వారి దరఖాస్తులను తిరస్కరిస్తున్నారు. అయితే ప్రభుత్వం 2016 నుంచి కొత్త





2లో..

2వ పేజీలో...



# బ్యాంక్ ఖాతాలకు జాబ్‌కార్డుల అనుసంధానం

- దరఖాస్తులు చేసుకున్న వారికి జాబ్‌కార్డులు
- పనులను పర్యవేక్షిస్తున్న అధికారులు
- గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి పనులు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకం అమలుకు కొత్త నిబంధనలు ప్రవేశపెట్టింది. కూలీల జాబ్‌కార్డులను బ్యాంకు ఖాతాలకు అనుసంధానం చేస్తేనే కూలీల ఖాతాల్లో వేతనాలు జమ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. లేని పక్షంలో కూలీలు పనులు చేసి కూడా ఉపయోగం ఉండదు. ఇంతకు ముందు ఆధార్ కార్డుల ప్రకారం కూలీల వేతనాలు చెల్లించే వారు. ఫిబ్రవరి 1 నుండి జాబ్‌కార్డులు బ్యాంకు కార్డులకు అనుసంధానం తప్పనిసరి చేశారు. సంబంధిత ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పూర్తి స్థాయిలో ఈ ప్రక్రియ ను పూర్తిగావించి ఉపాధి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నారు.

## పోలీసుల విస్తృత తనిఖీలు

నంబర్ ప్లేట్ దాచినా లేదా కొన్ని నంబర్లు తొలగించినా ఇకపై కేసు నమోదు

డాక్యుమెంట్స్, నెంబర్ ప్లేట్స్ లేని 167 వాహనాలను సీజ్



2లో..

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అసాంఘీక శక్తులు అనుమానిత వ్యక్తులను కట్టడి చేసేందుకే జగిత్యాల జిల్లాలో పోలీసు యంత్రాంగం నాకా బంధీ నిర్వహించి అనేక వాహనాలను విస్తృత తనిఖీలు చేశారు.



8వ పేజీలో...

## హుజూరాబాద్ ఎంపిపిపై అవిశ్వాసం

- కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన ఎంపిటిసిలు

## విద్య, వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే చెన్నమనేని



16వ పేజీలో...

# రేషన్‌కార్డుల జాడేదీ?

(మొదటి పేజీ తరువాయి..)

రేషన్ కార్డులను జారీ చేయడం లేదు. అయితే కొందరికి హుజురాబాద్ ఎలక్షన్ అప్పుడు ఆమోదం పొందాయి. కొత్త రేషన్ కార్డులను జారీ చేయడం లేదు. కొత్త దంపతులకు పుట్టిన పిల్లల పేర్లను వారి కుటుంబ సభ్యునిగా రేషన్ కార్డులో చేర్చాల్సి ఉంది. అందుకు సంబంధించిన మీసేవా/ఈ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్న ప్రభుత్వం వాటిని ఆమోదించడం లేదు. దాని ఫలితంగా వారు సంవత్సరాల తరబడి ఇతర ప్రయోజనాలు మరియు చౌక బియ్యం కోల్పోతున్నారు. పిల్లల వివిధ ధృవీకరణ పత్రాల కోసం ప్రభుత్వ కార్యాలయం చుట్టూ నానా అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా ప్రమాదాలు జరిగినప్పుడుఅనారోగ్యానికి గురైనప్పుడు ప్రభుత్వం అందించే ఆరోగ్యశ్రీ కార్డు ప్రయోజనాలు లభించక వైద్యం కోసం నిరుపేదలు లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని దారిద్ర్య రేఖకు దిగువనున్న బాధితులు వాపోతున్నారు.

# అసాంఘీక శక్తులను కట్టడి చేసేందుకే నాక బంధీ కార్యక్రమం

మొదటి పేజీ తరువాయి...

జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు నాకా బంధీ నిర్వహించడం జరిగింది.నాకా భందీలో ప్రతి ఒక్క వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది.జిల్లాలోకి వచ్చే అన్ని దారులులలో పోలీస్ అధికారులు,సిబ్బంది వివిధ టీంలుగా ఏర్పడి ఏక కాలంలో ముమ్మర తనిఖీలు చేశారు.సుమారు 1000 వాహనాలు తనిఖీలు చేయగా,ఇందులో సరైన డాక్యుమెంట్స్,నెంబర్ ప్లేట్స్ సరిగా లేని 167 వాహనాలను సీజ్ చేయడం జరిగింది.కొందరు అనుమానితులని విచారించి వారి ఆధార్‌కార్డు తనిఖీ చేయడం జరిగింది.నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలను,నెంబర్ ప్లేట్ లేని వాహనాలను గుర్తించి వాటికి సరైన నెంబర్ ప్లేట్లను బిగించిన తర్వాత వాహనాలను విడిచి పెట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆసాంఘిక శక్తులను,అనుమానిత వ్యక్తులను కట్టడి చేసేందుకు,నేరాల అదుపుకు జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లాలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఇలాంటి ముందస్తు తనిఖీలు నిర్వహిస్తూ ప్రజల్లో భద్రత భావాన్ని కల్పించడమే జిల్లా పోలీసుల లక్ష్యమని తెలిపారు.జిల్లాలో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసులకు ఫోన్ చేయాలని లేదా డయల్ 100 కాల్‌కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతామన్నారు.తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుముఖం ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు.నిబంధనలకు విరుద్ధంగా,ఇష్టారీతిన వాహన నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేయడం కొందరు వాహనదారులు ట్రాఫిక్ ఈ చలాన్ నుంచి తప్పించుకోవడం కోసం వాహనాలపై ఫ్యాన్సీ నంబర్‌తో పాటు తప్పుడు నంబర్‌లు సైతం ఏర్పాటు చేసుకుంటున్నారు.ఆయా నంబర్ ప్లేట్లపై వివిధ ఆకారాలు, డిజైన్లు, పదాలు, అక్షరాలు గుర్తించలేనంతగా ఉంటున్నాయి. కొందరు కావాలనే వాటిని తొలగించడం,



నంబర్ గుర్తించకుండా నెంబర్ ప్లేట్ విరగొట్టడం చేస్తున్నారు. ఇలాంటి వారు వాహన తనిఖీల్లో పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కావున జిల్లా పరిధిలోని ప్రజలు అందరు పోలీస్ వారికి సహకరించి తమ వాహనాల నెంబర్ ప్లేట్స్ నిబంధనల ప్రకారం బిగించుకోవాలని,లేని పక్షంలో వాహనాలపై నంబర్ లేకుండా,నిబంధనలకు విరుద్ధంగా నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసి వాహనం నడిపితే వాహనదారుడిపై ఛీటింగ్ కేసులను నమోదు చేయబడుతాయని ఎస్పీ వాహనాదారులకు సూచించారు.ఈ మధ్యకాలంలో నెంబర్ ప్లేట్‌లేని వాహనాలను ఉపయోగించి చైన్ స్నాచింగ్,ఇతర అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్న దృష్ట్యా ఈ యొక్క తనిఖీలు నిరంతర నిర్వహించడం జరుగుతుందని కావున జిల్లా పరిధిలోని ప్రజలు అందరు పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐలు కిషోర్, అరిఫ్అలీఖాన్, రమణమూర్తి, లక్ష్మీనారాయణ, ప్రవీణ్‌కుమార్, ఎస్ఐలు, ఎఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్స్,హోంగార్డులు పాల్గొన్నారు.

# రాజన్న హుండీ ఆదాయం । కోటి 82 లక్షలు



మొదటి పేజీ తరువాయి...

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారికి భక్తులు సమర్పించుకున్న వివిధ కానుకల ద్వారా 1 కోటి 82 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గత 15 రోజులుగా భక్తులు స్వామివారికి సమర్పించిన వివిధ కానుకల హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని బుధవారం ఆలయ ఓపెన్ స్లాబ్‌పై నిర్వహించారు. ఈ లెక్కింపులో నగదు రూపేణా 1 కోటి, 82 లక్షలు, 409 రూపాయలు, బంగారం 309 గ్రాముల 500 మిల్లీ గ్రాములు , వెండి 19 కిలోల 460 గ్రాములు సమకూరినట్లు తెలిపారు. ఈ లెక్కింపులో రాజరాజేశ్వర సేవా సమితి, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు సకాలంలో పూర్తిచేయాలి

## జిల్లా కలెక్టర్ కె.శశాంక

**మహబూబాబాద్,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:** జిల్లోలోని అభివృద్ధి పనులు సకాలంలో పూర్తిచేసి ప్రజల మన్ననలను పొందాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. ప్రభుత్వం అభివృద్ధి పనులకొరకు కోట్లలో నిధులు మంజూరు చేస్తుందని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనులు సకాలంలో పూర్తి అయ్యేవిధంగా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక కోరారు. బుధవారం సమీకృత జిల్లా అధికారుల భవన సమావేశ మందిరంలో నియోజకవర్గస్థాయిలో 2014నుండి నీటిపారుదలశాఖ, రోడ్లుభవనాలశాఖ, పంచాయతీరాజ్,వైద్యవిధానం, గిరిజన సంక్షేమం వంటి ప్రధాన శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రగతిపై ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అధ్యక్షతన కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. యాసంగిపంటకు నీరు అందేవిధంగా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలో డియం 48 ద్వారా ఎస్ఆర్ఎస్పి కాలువల నుండి వచ్చే నీటితో 60వేల ఏకరాలు సాగవుతున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 95శాతం ఆయకట్టుకు నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. చివరి రైతువరకు సాగునీరు అందేవిధంగా రైతులందరు సమన్వయంతో సహకరించుకోవాలన్నారు. మన ఊరు..మనబడి కార్యక్రమం కింద పాఠశాలల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని నిధులు ఉన్నందున పనులు త్వరితగతిన పూర్తిచేసి బిల్లుల చెల్లింపులకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యలో రాష్ట్రంలో జిల్లా అత్యంత వెనుకబడి ఉందన్నారు. ఆసుపత్రులలో రేడియాలజీ,డయాగ్నస్టిక్‌హబ్ వంటి ఆధునిక సాంకేతిక పరికరాలతో వైద్యసేవలను ఉచితంగా నిరుపేదలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రభుత్వం చేపట్టిన రెండవ విడత కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా 50948మందికి స్క్రీనింగ్‌చేసి 7735మందికి రీడింగ్ గ్లాసులు, 3679మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసులు అందజేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి 5లక్షల నిధులు వెచ్చించినట్లు తెలిపారు. సీసీరోడ్లు,కమ్యూనిటీహాలు వంటి శాశ్వత పనులు చేపడితేనే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. తన నియోజకవర్గంలో 33గ్రామపంచాయతీ భవనాలు మంజూరుకాగా ఒక్కో భవనాన్ని 20లక్షలతో నిర్మిస్తున్నట్లు తెలిపారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా దేవారెడ్డి

**కోనరావుపేట,ప్రభాతవార్త:** కోనరావుపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రొక్కం దేవారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గౌరవ అధ్యక్షులు మంగళగిరి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా రొక్కం దేవారెడ్డి, ఉపాధ్యక్షులుగా తడుక శ్రీనివాస్,దప్పుల కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా జొన్నల రాజేందర్, కోశాధికారిగా దుంపేట నాగరాజు, సంయుక్త కార్యదర్శులుగా గండి నరేష్, ప్రదీప్‌రెడ్డి, కార్యదర్శులుగా దప్పుల నరేష్, బోయిన సురేష్, ముఖ్యసలహాదారులు తిరుపతిరెడ్డి, మందాలసంజీవ్, కార్యవర్గ సభ్యులుగా మల్యాల ప్రసాద్, వీటి దీపక్, సాసాల సురేష్,దిలీప్‌గౌడ్, సాసాల గంగాధర్,బంటు నవీన్,తాళ్లపల్లి శ్రీకాంత్, ఉప్పుల పర్శయ్య, దండు దేవేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైనా అధ్యక్షులు దేవారెడ్డి మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతానని, అదేవిధంగా సభ్యులందరికి ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన వారందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# బ్యాంకు ఖాతాలకు జాబ్ కార్డుల అనుసంధానం

(మొదటి పేజీ తరువాయి..)

గ్రామాల్లో కూలీలకు పనులు కల్పించే నిమిత్తం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు కొనసాగుతున్నాయి. గత 10 రోజులుగా పనులు వేగవంతమయ్యాయి. జనవరిలోనే ఈజీఎస్ అధికారులు పనులను గుర్తించి ప్రతిపాదనలు జిల్లా స్థాయి అధికారులకు పంపారు. పనులు మంజూరు కావడంతో ప్రారంభించారు. ప్రతి సంవత్సరం వేసవి కాలం ప్రారంభమయ్యే ముందు పనులు ప్రారంభిస్తారు. వర్షాకాలం మొదలవగానే పనులునిలిపివేస్తారు. సంవత్సరంలో 100 రోజులు పనులను కూలీలకు కల్పిస్తారు. వేసవిలో పనులు దొరకక గ్రామాల్లో కూలీలు ఖాళీగా ఉంటారు. తీవ్ర ఎండలకు బయటి పనులకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంటుంది. ఈ క్రమంలో ఉదయం వేళల్లోనే కూలీలు ఉపాధి పనులకు వెళ్లి ఎండ తీవ్రం కాక ముందే పనులు పూర్తిగావించుకుని ఇళ్లకు చేరుతారు. గ్రామాల్లో పనులు దొరకక కూలీలు వలసలు పోతుంటే వలసల నివారణలో భాగంగా పనులు కల్పించేందుకు గాను 2005, ఆగస్టు 25న అప్పటి కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. గత రెండు దశాబ్దాలుగా పథకాన్ని కొనసాగిస్తుండడంతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది కూలీలకు ఉపాధి కలుగుతుంది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారితో ధనిక, బీద అనే తారతమ్యం లేకుండా జాబ్ కార్డులు మంజూరు చేసి పనులు కల్పిస్తున్నారు. ఉపాధి పనులు చేయాలనే ఆసక్తి ఉన్న వారికి దరఖాస్తు చేసుకున్న వారం, పది రోజుల్లో జాబ్‌కార్డులు మంజూరు చేస్తున్నారు. జాబ్‌కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ 100 రోజులు పనులు కల్పిస్తూ రోజుకు రూ. 247 చెల్లిస్తున్నారు. కూలీలు రోజు చేసిన పనిని లెక్కించి అధికారులు వేతనాలు చెల్లిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకం అమలుకు కొత్త నిబంధనలు ప్రవేశపెట్టింది. కూలీల జాబ్‌కార్డులను బ్యాంకు ఖాతాలకు అనుసంధానం చేస్తేనే కూలీల ఖాతాల్లో వేతనాలు జమ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. లేని పక్షంలో కూలీలు పనులు చేసి కూడా ఉపయోగం ఉండదు. ఇంతకు ముందు ఆధార్ కార్డుల ప్రకారం కూలీల వేతనాలు చెల్లించే వారు. ఫిబ్రవరి 1 నుండి జాబ్‌కార్డులు బ్యాంకు కార్డులకు అనుసంధానం తప్పనిసరి చేశారు. సంబంధిత ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పూర్తి స్థాయిలో ఈ ప్రక్రియను పూర్తిగావించి ఉపాధి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ ఏడాది పనులు, వేతనాల చెల్లింపులో కొత్త నిబంధనలు అమలు చేస్తుండడంతో కొందరు కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. అయినప్పటికీ అధికారులు వారికి అవగాహన కల్పిస్తూ పారదర్శకంగా జరిగేలా కొత్త నిబంధనలు అమలు చేస్తున్నారు. కొందరు కూలీలకు రెండు, మూడు బ్యాంకు ఖాతాలు ఉన్నాయి. వారి విషయంలో కూడా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని జాబ్‌కార్డులను బ్యాంకు ఖాతాలకు అనుసంధానం చేసి కూలీలకు నష్టం జరగకుండా చూస్తున్నారు. లేని పక్షంలో పనులు చేసినా వేతనం చెల్లించే అవకాశం ఉండదు. అంతే కాకుండా ఈసారి ఫీల్డ్ అసిస్టెంట్లు కూడా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను ఈ ఏడాది విధుల్లోకి తీసుకోవడంతో నిత్యం వారు ఉపాధి పనులను పరిశీలిస్తున్నారు. కూలీల హాజరు శాతం, పనుల పూర్తి తదితర వివరాలను నమోదు చేసి వెంటనే అధికారులకు నివేదికలు పంపుతున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లతో పాటు పంచాయితీ కార్యదర్శులు కూడా పనులను పర్యవేక్షిస్తున్నారు. వారానికొకసారి పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందితో అధికారులు మండల స్థాయిల్లో సమావేశాలు నిర్వహించి పనుల ప్రగతిని అడిగి తెలుసుకుంటున్నారు. దీంతో గ్రామాల్లో పనులు వేగవంతమయ్యాయి. ఇకపోతే పెరిగిన నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలకనుగుణంగా ఉపాధి కూలీల వేతనాలు రూ. 600లకు పెంచాలని ఒకవైపు పలు రాజకీయ పక్షాలు, మరో వైపు వ్యవసాయ కార్మిక, రైతు సంఘాల నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కూలీల వేతనాలను రూ. 600లకు పెంచాలని ఆయా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ గ్రామాల్లో కూలీలు వలసలు పోకుండా ఉపాధి పనులు కూలీలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

# నేతకాని సమాజాన్ని అన్ని రాజకీయ పార్టీలు గుర్తించాలి

**- నేతకాని మహార్ సంఘం రాష్ట్ర నాయకులు**

మంథని - ప్రభాతవార్త

ఎస్సీ జనాభాలో మూడోవంతు ఉన్న నేతకాని మహార్ సంఘంను రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలుగుర్తించి వారికి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో, స్థానిక ఎన్నికల్లో అవకాశాలు కలి ్పంచాలని అదేవిధంగా ప్రభుత్వ పరంగా నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని నేతకాని మహార్ సంఘం రాష్ట్ర అద్యక్షుడు దుర్గం రాజేశ్, రాష్ట్ర పోలిట్‌బ్యూర్ చైర్మన్ సెగ్గెం రాజేశ్ పేర్కొన్నారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నేతకాని కులానికి చెందిన వారు రాష్ట్రంలో 20లక్షలపైచిలుకు ఉన్నారని వీరికి ప్రభుత్వం పరంగా దక్కాల్సిన సంక్షేమ పథకాలు దక్కటం లేదని దీని గురించి ప్రభుత్వం పూర్తిస్థాయిలో



ఆలోచన చేయాలన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 19 ఎస్సీ రిజర్వు ఎమ్మెల్యే స్థానాలు ఉండగా నేతకాని కులానికి చెందిన వారు ఒక ఎమ్మెల్యే, ఒక ఎంపి ఉన్నారని రాబోయే రోజుల్లో వీటి సంఖ్య పెరిగేవిధంగా చూసుకో వాలన్నారు. అన్ని రాజకీయ పార్ట లపైన నేతకాని సంఘ పక్షాన ఒత్తిడి తీసుకువచ్చే విధంగా రానున్న ఏప్రిల్, మే నెలల్లో హైదరాబాద్‌లో నేతకాని సింహాగర్జన బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వారు తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో నేతకాని మహార్‌కుచెందిన వారి పాత్ర చాలా ఉందన్నారు. ఎస్సీలలో మాల, మాదిగ తరువాత అత్యంత ఎక్కువగా జనాభా కల్గిన ఉన్న నేతకాని కులానికి సరైన గుర్తింపు రావటం లేదని దీనికోసం రానున్న రోజుల్లో నేతకాని సంఘం భవిష్యత్తు కార్యచరణ కార్యక్రమాలు చేపట్టనుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో నేతకాని సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి గొల్లి రాజమల్లు, రాష్ట్ర స్టీరింగ్ కమిటీ అధ్యక్షుడు దుర్గం నర్సయ్య, జిల్లా నాయకులు దుర్గం నగేశ్, మోతే నరేశ్, సెగ్గెం సంతోష్, జాడి రాజయ్య, బండారి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మీ ఊరిలో కోతుల బెడద తొలగిస్తాం

**కోతులను పట్టుకొని సేఫ్‌గా అడవిలో వదిలేస్తాం**

**పూర్తి వివరాలకు సంప్రదించండి అంటు ప్రకటనలు**

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండల కేంద్రంతో బాటు సమీప గ్రామాల్లో నిత్యం కోతుల బెడదతో జనాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృధ్ధులు చాల భయానికి గురవుతున్నారు. ఇక పంటల విష యంలో చేసే నష్టం అంతా ఇంతా కాదు. గత కొన్నేండ్ల నుండి కోతుల స్వైరవిహారంతో నరకం చూస్తున్నామని ప్రజలు గోస పడుతున్నామంటున్నారు. ఈ విషయంపై అటవీశాఖ అధికారలకు ఎన్ని సార్లు మొర పెట్టుకున్న ఫలితం లేదని అంటున్నారు. ఈ కొతుల బెడద నుండి రక్షించబడటానికి సోషల్ మీడియాలో ఒక మెసేజ్ గత వారం రోజుల నుండి చక్కర్లు కొడుతుంది. సోషల్ మీడియాలో వచ్చిన ఇట్టి మెసేజ్‌లో ఉన్న సెల్ ఫోన్‌కు ప్రభాతవార్త ఫోన్‌లైన్ ద్వారా వివరాలు తెలుసు కో గలిగింది. వివరాల్లోకి వెళితే చిత్తూరు జిల్లా తిరుపతికి చెందిన వీరు కోతులను పటు కోవడం, వాటిని అడవిలో వదిలి పెట్టడంలో సిద్ధహస్తులు అని తెలిసింది. ప్రస్తుతం వీరు నిజామాబాద్ జిల్లాలో ఉంటున్నట్లు ప్రభాతవార్తకు తెలిపారు. వీరు మాట్లాడుతూ ఒక్కో కోతికి కొంత ఖర్చు చొప్పున తీసుకొని సేఫ్‌గా పట్టుకొన్న కోతులను అడవిలో వదిలి వేస్తామని అంటున్నారు. వాటిని




పట్టుకో వటానికి కావల్సిన ఆహార పదార్థాలు, తీసుకు పోవటానికి పెద్ద వాహనాలు, పట్టుకోవటానికి సిబ్బందిని మొత్తం మేమే సమ కూర్చు కుంటామని అంటు న్నారు. కచ్చితంగా ఖర్చుతో కూడు కొన్న ప్రక్రియ ఇది అని, మా సేవల్ని వినియో గించుకో వటానికి ఆసక్తి గల వారు మమ్మల్ని సంప్ర దించాలని కోరు తున్నారు. ఇట్టి కోతుల బెడద నుండి రక్షించు కోవాలంటే, వాటిని అడవుల్లో వదిలి వేయాలంటే ఇదొక చక్కటి మార్గం అని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఇది పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమం అని తెలిసింది.

# సేవ చేసేందుకే ప్రజల ముందుకు వచ్చా : ఎమ్మెల్యే

కోరుట్ల, ప్రభాతవార్త

తాను ఎప్పుడు ప్రజల మనిషినని సేవ చేసేందుకే ప్రజల ముందుకు వచ్చానని కోరుట్ల ఎమె ్మల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని కేదార్ గార్డెన్‌లో 5, 20, 21, 22వార్డులో రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో ఆత్మీయ సమ్మేళనం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఆసరా పథకం అనేది దేశంలోనే గొప్ప పథకమని, ఈ పథకం ద్వారా వృద్ధులు, వికలాంగులు, వితంతులు, చేనేత, గీతా, బీడీ కార్మికులు లబ్దిపొందుతున్నారన్నారు. దేశంలోనే బీడీ కార్మికులకు ఆసరా పెన్షన్ అందిస్తున ్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టీఆర్ఎస్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక జరిగిన అభివృద్ధి గత కాంగ్రెస్, బీజేపీ అధికారంలో ఉన్నప్పుడు జరుగలేదన్నారు. కోరుట్ల పట్టణంలో 13వేల 797మందికి గానూ రూ. 2కోట్ల 92లక్షల 52వేల పెన్షన్‌లు అందిస్తున్నామని, 2వేల 172మంది లబ్దిదారులకు రూ. 19కోట్ల 54లక్షల కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం కింద అందజేశామన్నారు. పట్టణంలో నేటి వరకు 1427మంది రైతులకు రూ. 8కోట్ల 36లక్షల 54వేలు రైతు బంధు, 14మంది రైతులకు రూ. 70లక్షలు రైతు బీమా పథకం ద్వారా పంపిణీ చేశామన్నారు. 1180మందికి సీఎంఆర్ఎఫ్, ఎల్‌ఓసీ ద్వారా సుమారు 7కోటల 50లక్షలు అందజేయడం జరిగింద న్నారు. బీజేపీ ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు మానాలని, తాము రాష్ట్రంలో అందిస్తున్న 2వేల పెన్షన్‌ను బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఎందుకు ఇవ్వడం లేదన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రూ. 6వందలు, 8వందల పెన్షన్ ఇస్తున్నారన్నారు. కుల, మతాల పేరుతోనే బీజేపీ పబ్బం గడుపుకోవాలని చూస్తుందని, రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వం అన్ని రకాల ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ వరం ఏస్తూ కుల, మతాల పేరుతో ప్రజలను రెచ్చగట్టి రాజకీయ పబ ్బం



గడుపుతుందన్నారు. ప్రజలంతా ఏకమై కేసీఆర్ నాయకత్వాన్ని దేశవ్యాప్తంగా వినిపించాలన్నారు. అనంతరం లబ్దిదారులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి లబ్దిదారులతోనే కలిసి ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ సంజయ్‌కుమార్, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, ఆయా వార్డుల కౌన్సిలర్లు అన్వర్, గందం గంగాధర్, పేర్ల సత్యంలతో పాటూ పలువురు కౌన్సిలరు ్ల, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధులకు ఆసరా పెన్షన్ ఇవ్వాలి

కోరుట్ల, ప్రభాతవార్త

57సంవత్సరాలు నిండిన వృద్ధులందరికీ ఆసరా పెన్షన్ ఇస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, ఆ ప్రకటనకు అనుగుణంగా పెన్షన్‌లను అందించాలని కోరుతూ ఆర్డీఓ వినోద్‌కుమార్‌కు వృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయానికి ర్యాలీగా వచ్చి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు రాచకొండ దేవయ్య, శికారీ గంగాధర్, అబ్దుల్ సత్తార్, రాడం అశోక్, అందె రామయ్య, చెన్న విశ్వనాథం, పాతర్ల విజయ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కాంగ్రెస్, ఐఎన్‌టియుసి ఆల్ ఇండియా అధ్యక్షులను సన్మానించిన జనక్

గోదావరిఖని, ప్రభాతవార్త.



దేశ రాజధాని ఢిల్లీలో ఐఎన్‌టియుసి జాతీయ 33వ ప్లీనరీ సమావేశాలు ఘనంగా జరిగాయి. ఈ సమావేశాలకు ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఐఎన్‌టియుసి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఆల్ ఇండియా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఆల్ ఇండియా ఐఎన్‌టియుసి అధ్యక్షులు సంజీవ రెడ్డికి ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ మెమోంటోలను అందజేసి సత్కరించారు. తొమ్మిది దేశాల నుంచి యూనియన్ ప్రతినిధులు దేశంలో ఉన్నటువంటి అసంఘటిత, సంఘటిత యూనియన్ ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నట్లు జనక్ తెలిపారు.

## విద్యాభివృద్ధికి ఎనలేని కృషిచేసి గొప్పవ్యక్తి మౌలానా అబుల్ కలాం

**- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆజీంఖాన్**

మంథని - ప్రభాతవార్త



భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా దేశంలో విద్యాభివృద్ధికి ఎనలేని కృషిచేసి మహానీయుడు మౌలానా అబుల్‌కలాం ఆజాద్ అయన చేసిన సేవలు మరువలేనివని మంథని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆజీంఖాన్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిసిసెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి తొలివిద్యాశాఖ మంత్రిగా విద్యాభివృద్ధికి కృసిచేసి వ్యక్తిఅన్నారు. అదేవిధంగా స్వాతంత్ర్య సమరయోదునిగా అబుల్ కలాం ఆజాద్ చేసి సేవలు మరిచిపోలేనివన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ డివిజన్ అద్యక్షుడు గోటికార్ కిషన్, ఎస్సీసెల్‌డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, కుడుదుల వెంకన్న, దొనగోర్ల శ్రీనివాస్, వాజిద్‌పాషా, అంకుస్, ఎజాజ్, షంషీర్, ఐసన్, సల్మాన్, రాజిరెడ్డి, అక్కపాక సదయ్య, పోగుల సాగర్, రాకేశ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రానికి చెందిన భోగం దాసు ఇటీవల మృతి చెందగా బుధవారం తమ నాయకుల ద్వారా సమా చారం అందుకున్న గ్రామ సర్పంచ్ నీల కుమార్ నేనున్నానంటూ మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మూడువేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట వోరెం భానుచందర్, వార్డు సభ్యులు బిక్షపతి, సంపత్, మహేష్, పాక్స్ డైరెక్టర్ రాములు, బిఆర్ఎస్ నేతలు ఓరెం శ్రీనివాస్, నీల పున్నం చందర్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించిన సర్పంచ్ మేడి అంజయ్య

తిమ్మాపూర్, ప్రభాత వార్త: మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు పథకం నేడు గ్రామంలో సర్పంచ్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మేడి అంజయ్య మాట్లాడుతూ..... అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యంగా సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం సామాన్యులకు ఎంతో ప్రయోజనకరమని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ఉద్దేశ్యం అని, అందుకే ప్రజల బాగు కోసం ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టడం ఒక వరమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి


గ్రామానికి వచ్చి కంటి వెలుగు పథకంలో కళ్లను

పరిశీలించి ఉచితంగా అద్దాలు ఇవ్వడం నిజంగా అభినందనీయమని అన్నారు. కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి లవరెడ్డి, వార్డు సభ్యులు నార్ల అశోక్, తూముల శ్రీనివాస్, పార్నంది సంపత్, కంటి వెలుగు డాక్టర్లు ప్రణీత సౌజన్య, ఆశ వర్కర్లు అశోద, శైలజ, బూడిద రజిత, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాంపల్లి శంకరయ్య, నాయకులు కొయ్యడ రాము లు, బూడిద కిషోర్, నాంపల్లి పరుశురాములు, దుర్గం మధునయ్య, మార్క సారయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

మల్యాల, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మల్యాల మండలం రామన్నపేట గ్రామ సర్పంచ్ గడ్డం జలజ మల్లారెడ్డి అన్నారు. బుధవారం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... కంటి సమస్యలు తీర్చే చక్కటి మార్గం గల కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోని, అంధత్వ నివారణకు ప్రతి ఒక్కరు పాడుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ నెంబర్ అజారుద్దీన్, ఎంపిటిసి సఫియా వలీ మహమ్మద్, వైద్యులు దశరథ నాయక్, శ్రీరామ్‌తో పాటు పంచాయతీ కార్యదర్శి చంద్రయ్య పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణాలకు అధిక నిధులు కేటాయిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం

### ఎంపీపీ కూసుమట్ల రమాదేవి

ఎలిగేడు, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం గ్రామాల్లో రోడ్ల నిర్మాణాల కోసం అధిక నిధులు కేటాయిస్తుందని జూలపల్లి ఎంపీపీ కూసుమట్ల రమాదేవి అన్నారు. జూలపల్లి మండల కేంద్రంలోని కుర్మపల్లెలోని ప్రభుత్వం పాఠశాల నుండి బీరన్న దేవాలయం వరకు 15 లక్షలు ఎంఆర్ఈజీఎస్ నిధులు చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి అన్నారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నర్సింగ్ యాదవ్, ఉపసర్పంచి కొప్పుల మహేష్, వార్డ్ సభ్యులు పెద్ది భారత్, ఎండి అంకుస్, పొలగాని సతీష్, మాజీ సర్పంచి పొట్యాల మల్లేశం, కోరె శ్రీనివాస్, ఐలయ్య, చిగుళ్ళ బీరయ్య, రామన్న, గుంటి శంకర్, మహేష్, కోరె రాములు, పలువురు పాల్గొన్నారు.

## పంచాయతీ చెత్త రిక్షా బండి తరలింపు పై ఫిర్యాదు

మల్యాల, ప్రభాత వార్త: మల్యాల మండలం ఓబులాపూరం గ్రామపంచాయతీ కి చెందిన చెత్తను తరలించే మూడు చక్రాల రిక్షా బండిని అక్రమంగా అమ్ముకానికి తరలించావాలని గ్రామానికి చెందిన తిరుపతి ఫిర్యాదు చేశారు. ఈ విషయమై సర్పంచ్ పొన్నం సరోజ మల్లేశంను ప్రశ్నించగా, ఎన్నో ఏళ్ళ క్రితం చెడిపోయి సదరు చెత్త తరలించే రిక్షా బండి మూలకు పడిందని, సదరు రిక్షాను ఉపయోగంలోకి తీసుకురావడానికి మరమ్మత్తు చేపట్టుటకు కానీ యెడల స్క్రాప్ కింద తొలగించడానికి నిర్ణయించి తరలించినట్లు ఇందులో ఎలాంటి అక్రమాలు జరగలేదని పేర్కొన్నారు.

## ఇద్దరి అంధులకు వెలుగులు ప్రసాదించిన నేత్రదాత సూరం రతన్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రానికి చెందిన సూరం రతన్ కుమార్ మరణించగా సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో వాసన్ కిరణ్ సహకారంతో నేత్రాలు సేకరించి హైదరాబాద్ వాసన్ ఐ బ్యాంక్ కు పంపించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన తల్లి దండ్రులు సూరం లక్ష్మి, మల్లయ్య, కుమారుడు ప్రసాద్, కూతుళ్ళు చైతన్య, సంధ్యలను సహకరించిన లంబాడి నారాయణ, గోప తిరుపతి, నేత్రదాత కుటుంబ సభ్యులకు ఈకార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ వెంకటేశ్వర్లు, నిఖిల్, నవీన్ ధన్యవాదములు తెలిపారు. సమాజహితాన్ని కోరి నేత్రదానం చేసిన దాత కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, వాసు, డాక్టర్ వేణు, నవీన్ అభినందనలు ధన్యవాదములు తెలిపారు.

## కష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్

రామగిరి, ఫిబ్రవరి22, ప్రభాతవార్త



విద్యార్థు విద్యార్థి దశ నుంచే కష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్ ఉంటుందని, విద్యార్థులందరూ క్రమ తప్పకుండా టైం టేబుల్ పాటిస్తూ చదవాలని వైస్ ఎంపిపి, పలువురు నాయకులు అంకాక్షించారు. వివరాల్లోకి వెళ్ళితే బుధవారం పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆదేశాలతో మండలంలోని కస్తూర్బా పాఠశాల్లో నిర్వహించిన మోటివేషన్, పర్సనాల్టి డెవలప్ మెంట్ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రోగ్రామ్ ఆర్గనైజర్ శ్రావణ్ మాట్లాడుతూ విద్యార్థులకు మోటివేషన్, పర్సనాల్టి డెవలప్ మెంట్‌పై తరగతులను నిర్వహించి అవగాహనను కల్పించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి కాపురబోయిన శ్రీదేవి, అనురాధ, తదితరులున్నారు.

కోరుట్ల వార్త

## ఈ నెల 26 నుంచి పాండిచ్చేరిలో సిపిఐ జాతీయ సమావేశాలు

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్



గోదావరిఖని, ప్రభాతవార్త: ఈ నెల 26 నుంచి 28 వరకు పాండిచ్చేరిలో సిపిఐ జాతీయ సమావేశాలు జరుగనున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ తెలిపారు. బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతోపాటు మతోన్మాద విధానాలను ఈ సమావేశాలలో చర్చించి, దానికి వ్యతిరేకంగా భవిష్యత్‌లో పోరాటం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. నేడు సిపిఐ కరీంనగర్ ఉమ్మడి జిల్లా జనరల్ బాడీ సమావేశం కరీంనగర్‌లో నిర్వహించనున్నట్లు, ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివ రావు, జాతీయ కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్, ఉమ్మడి జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, తాండ్ర సదానందంతోపాటు వివిధ జిల్లాల కార్యదర్శులు పాల్గొంటారని, దానిని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు కదలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు తాండ్ర సదానందం, గోషిక మోహన్, కె.కనకరాజ్, బూడిద మల్లేష్, చిలుముల రాజయ్య, ఆసాల నవీన్ తదితరులున్నారు

## నిరుపేద ఆడబిడ్డలలకు ఆర్థిక సహాయం, పుస్తె, మట్టెలు అందజేసిన బొద్దుల

ఎలిగేడు, ప్రభాతవార్త :



గ్రామాలలో నిరుపేద కుటుంబాలకు చెందిన పలువురు ఆడబిడ్డల వివాహాలకు సహాయం అందించాలని కేసీఆర్ సేవా దళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి మండల జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ ని కోరగా వెంటనే స్పందించి కేసీఆర్ సేవాదళం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దండె వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతళ్ళ కాంతయ్య ద్వారా పంపిణీ చేయించిన లక్ష్మణ్. జూలపల్లి మండల కేంద్రంలోని సందుగుల భూపతి కుమారై సాయిప్రియకు, సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఎండి హాలీమాకు, కుడిది అనసూయ కూతురు వనితకు, గుగ్గిల రజిత, కూతురు కీర్తన లకు ఆర్థిక సహాయం, చీరలు అందించడం జరిగింది. పెద్దపల్లి మండలం, ముత్తారం, గ్రామానికి చెందిన సూగూరు నాగయ్య కకూతురు వికలాంగురాలు అయిన స్వప్నకు పుస్తెలు, మట్టెలు, చీర అందించడం జరిగింది. జనం మెచ్చిన జననేత, పేదల పెన్నిధి, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, జనహృదయ నేత బొద్దుల లక్ష్మణ్‌కి పెళ్లి కూతురులు, వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, మాజీ జెడ్పీటిసి పాటకుల నర్సయ్య, పల్లె సురేష్, కోదూరి మహేష్, జిల్లా నాయకులు బింగి రాజు, అమరగాని శ్రీనివాస్‌గౌడ్, జెట్టి సతీష్, రాయనవేని శ్రీనివాస్, హకీం, కమ్మం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## కన్వేయన్స్ డ్రైవర్లకు స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలి

### - సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర కోశాధికారి వేల్పుల కుమారస్వామి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో పని చేస్తున్న కన్వేయన్స్ డ్రైవర్లకు స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర కోశాధికారి వేల్పుల కుమారస్వామి డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో ఆర్జీ 1 ఏరియాలోని జిఎం కార్యాలయంలో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు ఇండ్ల ఓదెలు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్వేయన్స్ డ్రైవర్లకు స్కిల్డ్ వేతనాలు ఇవ్వకపోతే ఫిబ్రవరి 28 తరువాత ఏ రోజు నుండైనా సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. సమ్మె నోటీసు ఇచ్చిన్నప్పటికీ వెహికిల్ ఓనర్లు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి ఓనర్లను పిలిపించి సమస్య పరిష్కరించాలని, లేకపోతే సమ్మె తప్పదని అన్నారు. సమావేశంలో నాయకులు లింగయ్య, సంపత్, వినోద్, వెంకటేష్, గంగాధర్, సాగర్, అశోక్, శ్రావణ్ తదితరులున్నారు.

## కుక్కల బెడద సమస్యను పరిష్కరించాలి

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని పలు వీధుల్లో గత కొంతకాలం నుండి కుక్కలు స్వైర విహారం చేస్తుండడంతో కుక్కల బెడద సమస్యను పరిష్కరించాలంటూ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు బుధవారం మున్సిపల్ కమిషనర్ రమేష్‌కు వినతిపత్రం అందించారు. కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ వాహన చోదకుల వెంట పడుతున్నాయని దాంతో పలువురు వాహనచోదకులు వాహనాలపై నుండి పడిపోతున్నారని అలాగే పాఠశాలకు వెళ్లే విద్యార్థులు సైతం కుక్కల బెడదతో భయాందోళన చెందుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఊర కుక్కలతో ప్రజలకు ఏదైనా నష్టం జరిగితే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇంతకు ముందు ఎన్నోసార్లు మున్సిపల్ సాధారణ సమావేశాల్లో ఇట్టి సమస్యను దృష్టికి తీసుకురావడం జరిగిందని, అయినప్పటికీ ఎలాంటి పరిష్కారానికి సంబంధించిన చర్యలు చేపట్టలేదని పేర్కొన్నారు. హైదరాబాద్ పరిధిలో కుక్కల దాడి వల్ల ఓ బాలుడు మృతిచెందాడని ఇటువంటి సంఘటన స్థానికంగా జరగకముందే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ కౌన్సిలర్లు వేముల నాగలక్ష్మి, సంగనభట్ల సంతోషి, జక్కు పద్మ, గరిగె అరుణలు పేర్కొన్నారు.

## ఆడబిడ్డ వివాహానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన మందల సమ్మిరెడ్డి కుమార్తె రవళి వివాహం బుధవారం చల్లూరు ఫంక్షన్ హాల్ లో జరుగుగా వివాహానికి గ్రామ సర్పంచ్ ఇనగంటి విజయ శ్రీనివాస్ హాజరై వధూవరులను ఆశీర్వదించి పెండ్లి కూతరు కు కానుకగా మూడు వేల ఆర్థిక సహాయం అందించారు.

# ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చిన హామీ ప్రకారం న్యాయం చేయాలి

### - సిపిఎం పార్టీ తంగళపల్లి మండల కార్యదర్శి కోడం రమణ

తంగళపల్లి, ప్రభాతవార్త :




ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చిన హామీ ప్రకారం న్యాయం చేయాలి అని సిపిఎం పార్టీ తంగళపల్లి మండల కార్యదర్శి కోడం రమణ అన్నారు. ప్రభుత్వం తంగళపల్లి మండలంలోని నిరుపేదల పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఇచ్చిన హామీలను అమలు చేసి న్యాయం చేయాలని పలు డిమాండ్లతో బుధవారం సిపిఎం పార్టీ తంగళపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలతో తంగళపల్లి మండల కేంద్రంలోని తాడూర్ ఎక్స్ రోడ్డు నుండి మండల తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మార్వోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయడకుండా నిర్లక్ష్యం వహిస్తుంద న్నారు. అధికారంలోకి వచ్చి 9 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు డబుల్ బెడ్‌రూం ఇండ్ల హామీ అమలు చేయడం లేదన్నారు. తంగళపల్లి మండలంలో కేవలం 19 గ్రామాలకు మాత్రమే డబుల్ బెడ్‌రూం ఇండ్లను కేటాయించడం జరిగిందని అవి కూడా పూర్తిస్థాయిలో ఇప్పటి వరకు నిర్మాణం కాలేదన్నారు. వెంటనే యుద్ధ ప్రాతిపదికన నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలన్నారు. అదేవిధంగా అర్హులైన ఇల్లులేని నిరుపేదలకు ఇంటి స్థలం కేటాయించి ఇంటి నిర్మాణానికి 5 లక్షలు అందించాలని, ఇంటి స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని వారికి ఇంటి నిర్మాణానికి 5 లక్షలు అందించా లన్నారు. ఇందిరమ్మ కాలనీలో అసంపూర్తి నిర్మా ణాలకు సైతం 5 లక్షలు అందించాలన్నారు. అలాగే ఇందిరమ్మ కాలనీలోని ప్లాట్లను ఆన్‌లైన్ క్రమబద్ధీకరణ చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కొత్త పట్టాలను మంజూరు చేయాలని రెండు రూములు మాత్రమే ఉన్న వారికి ఇంకొక రూము నిర్మించుకోవడానికి 2 లోల ఆర్థికసాయం అందించాలన్నారు. పై డిమాండ్లను నెరవేర్చని యెడల సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు మోర అజయ్, గోవిందుల లక్ష్మణ్, శ్రీరాముల రమేష్ చంద్ర, కుడిక్యాల కనకయ్య, గోరంతల రాజమల్లు, పులి గోపాల్, వేణు, పోచమల్లు, మహేష్, సాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ప్రమాద భీమా డబ్బుల పంపిణీ

రామగిరి,ఫిబ్రవరి22,ప్రభాతవార్త



బీఆర్ఎస్ పార్టీ గతంలో సభ్యత్వంను చేపట్టింది. ఈక్రమంలో చనిపోయిన వ్యక్తికి భీమాను కూడా కల్పించింది. అయితే పార్టీ సభ్యత్వం తీసుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తు చనిపోయారు. ఈక్రమంలో చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులకు భీమా చెక్కును బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శెంకేషి రవీందర్ అందించారు. వివరాల్లోకి వెళ్ళితే గతంలో సీఎం కేసీఆరన ఆదేశాలతో మండలంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వంను నమోదు చేశారు. అయితే సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు భీమాను కూడా కల్పించారు. ఈక్రమంలో ఇటీవలే రాజాపూర్ గ్రామంకు చెందిన కొక్కుల స్వామి మరణించారు. ఈక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి మంజూరైన ప్రమాద భీమా చెక్కును గ్రామా సర్పంచ్ పాశం ఓదేలు యాదవ్‌తో కలిసి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శెంకేషి రవీందర్ చనిపోయిన కొక్కుల స్వామి కుటుంభ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో సభ్యత్వం తీసుకున్న వారికి పార్టీ పరంగా అండగా ఉండాలనే లక్ష్యంతో కేసీఆర్ సభ్యత్వం తీసకున్న కార్యకర్తలకు ప్రమాద భీమాను కూడా కల్పించారని అన్నారు. ఈక్రమంలో కేసీఆర్‌కి రవీందర్‌తో పాటు ఓదేలు, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ సంపత్, తదితర నాయకులు సతీష్, రమేష్, కిరణ్, సిది, సురేష్, ప్రశాంత్, తదితరులున్నారు.

## జిల్లా కలెక్టర్‌కు హార్థిక శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కలెక్టర్‌గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన యాస్మిన్ భాషాను కలెక్టర్ కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు జిల్లా జడ్పిచైర్‌పర్సన్ దావ వసంతతో కలిసి బుధవారం కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

## బిల్లుల పెండింగుపై ఆర్థిక మంత్రికి వినతి

### జిల్లా టీ పెన్షనర్స్ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్

జగిత్యాల,ప్రభాతవార్త :

రిటైర్మెంట్ ఉద్యోగుల,సర్వీసులో ఉన్న ఉద్యోగుల ప్రయోజనాల పెండింగ్ బిల్లుల విడుదల చేయాలని బుధవారం ఆర్థికమంత్రి హరీష్‌రావును తమ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం సమర్పించామని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు.పదవి విరమణ పొందిన పలువురి పెన్షనర్ల రిటైర్మెంట్ ప్రయోజనాల గ్రాట్యుటీ,కమ్యూటెడ్ పెన్షన్ బిల్లులు,మెడికల్ రీయింబర్స్ మెంట్ బిల్లులు సైతం పెండింగ్‌లో ఉన్నాయని,ఉద్యోగుల జీపిఎఫ్,జిఎల్ఐ తదితర బిల్లులు సత్వరం విడుదల చేయ్యాలని మంత్రిని కోరగా సానుకూలంగా స్పందించారని తెలిపారు.మెడికల్ డైరెక్టర్‌ను కూడా కలిసి పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయింబర్స్ మెంట్ ధరఖాస్తులు సత్వరం పరిష్కరించాలని కోరామని హరి అశోక్‌కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పెన్షనర్స్ ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,సహాయ అధ్యక్షుడు పిసి హన్మంతరెడ్డి,ఉపాధ్యాక్షుడు వెలుముల ప్రకాష్‌రావు,ఎండి యాకూబ్,అశోక్ రావు,సత్యనారాయణ,రాజేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రిలో బెడేన్ పావెల్ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో సాట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు బెడెన్ పావెల్ జన్మదినాన్ని పురస్కరించుకొని అంతర్జాతీయ ఆలోచనా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా సాట్స్ అండ్ గైడ్స్ కమీషనర్, డిఇఓ మాధవిని సాట్స్ అండ్ గైడ్ పరేడ్ ద్వారా వేదికపైకి ఆహ్వానించారు. అనంతరం బెడెన్ పావెల్ చిత్ర పటానికి ఆమె పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ చేసిన సర్వమత ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలోగాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజీయుద్దీన్, స్కౌట్స్ అండ్ గైడ్స్ పెద్దపల్లి జిల్లా సెక్రటరీ జ్యోతి, ఎస్ఓసిలు జొన్నల రవీందర్, విజయ్‌కుమార్, జీవోసిలు నీల, సుందరి, పాఠశాల యూనిట్ గైడ్ కెప్టెన్ దాడి స్రవంతి తదితరులున్నారు.

## సిసిఎంబి వర్క్‌షాప్ కు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎంపిక

వీణవంక, ప్రభాత వార్త:

ఈనెల 23, 24 న హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా కేంద్రీయ సంస్థ సెంటర్ ఫర్ సెల్యూలార్ అండ్ మాలిక్యూలర్ బయాలజీ నిర్వహించే లెర్న్ డిఎన్ఏ టీచ్ డిఎన్ఏ వర్క్‌షాప్‌కు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఏ. వేణుగోపాల్ రెడ్డి ఎంపికైన్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.



మెటుపల్లి వార్త

## ఘనంగా సిపిఐఎంఎల్ ప్రజా పంథా ఆవిర్భావ కార్యక్రమం

గోదావరిఖని, ప్రభాతవార్త.




గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సిపిఐఎంఎల్ ప్రజా పంథా ఆధ్వర్యంలో ఆవిర్భావ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు జూపాక శ్రీనివాస్, తోకల రమేష్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో వచ్చిన మార్పులను శాస్త్రీయం పరిశీలించి కమ్యూనిస్ట్ వందేళ్ల ఉద్యమాన్ని సమీక్ష చేసుకోవాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. వందేళ్ల కమ్యూనిస్ట్ ఉద్యమ విలువైన త్యాగపూరిత పోరాట వారసత్వాన్ని స్వీకరించి విప్లవోద్యమ నిర్మాణానికి అందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐఎంఎల్ ప్రజా పంథా నాయకులు గుమ్మడి వెంకన్న, ఆడేపు శంకర్, భూషణవేణి క్రిష్ణ, బి.ప్రసన్న కుమార్, తీగుట్ల రాములు, నస్పూరి లక్ష్మి, ఆలకుంట ఎల్లయ్య, ఇనుగాల రాజేశ్వర్, ఎం.వాసుదేవా రెడ్డి, మెతుకు వెంకటేశం, ఎ.సారయ్య, పి.రాజేందర్ తదితరులున్నారు.

## పెద్దపల్లి ఎసిపికి ఆత్మీయ సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి సబ్ డివిజన్ ఎసిపిగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎడ్ల మహేష్‌ను రామగుండం బిఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు దేవీ లక్ష్మినర్సయ్య బుధవారం ఆత్మీయంగా సన్మానించారు. బుధవారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూలబొకే అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మినర్సయ్య మాట్లాడుతూ గతంలో రామగుండంలో ఎస్ఐగా, సిఐగా అంకిత భావంతో పని చేసి ఉన్నతాధికారులు మన్ననలను పొందారని గుర్తు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో అనేక సంస్కరణలు చేపట్టారని, నేర రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేశారని ఎసిపిని కొనియాడారు.

## ఘనంగా గ్రామ దేవత పోలేరమ్మ వార్షికోత్సవం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని పోలేరమ్మ గ్రామ దేవత వార్షికోత్సవం పురస్కరించుకుని పోలేరమ్మ ఆలయంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం గ్రామ దేవత పోలేరమ్మ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం వేళలో సుప్రభాతం, వేద పారాయణం, మూలవిరాట్, అభిషేకం, మహాగణపతి, పుణ్యాహవచనం, గ్రామదేవత పోలేరమ్మకు ప్రత్యేక నైవేద్యంతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స ్వర్ణకార సంఘం అధ్యక్షుడు నాంపల్లి సింహాద్రి, ఇల్లెందుల మురళి, కౌన్సిలర్ బుచ్చిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇల్లెందుల కృష్ణమాచారి, తునికి కిషన్, తునికి భూమయ్య, వంగల మహేష్, రాజేంధర్, సతీష్, హరీష్, అంజయ్య, సత్యనారాయణ, అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, కార్యదర్శులు, స్వర్ణకార కులబాంధవులు పాల్గొన్నారు.

# కెసిఆర్ తండాలో ప్రజాగోష బిజెపి భరోసా

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

ప్రజాగోష బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి మండలంలోని కెసిఆర్ తండాలో బూత్ అధ్యక్షుడు అభిరామ్ అధ్యక్షతన బూత్ నెంబర్ 242-243-244-253 బూత్‌ల శక్తి కే ంద్ర కార్నర్ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ మాట్లాడుతూ నరేంద్ర మోడి నాయకత్వంలో భారతదేశం సుస్థిరమైన శక్తివంతమైన దేశంగా అవతరించి ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయని కరోనా విపత్కర పరిస్థితుల వల్ల అనేక దేశాల్లో ఆహార కొరతతో ఇబ్బంది పడుతున్న సమయంలో భారతదేశంలో మాత్రం గరీభ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద దేశంలోని పేద ప్రజలకు



రేషన్ బియ్యం అందిస్తున్న ఘనత ఒక్క మోడీకే దక్కుతుందన్నారు. ఇల్లు లేని పేద ప్రజల కోసం ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం కింద దేశావ్యాప్తంగా మూడు కోట్ల ఇల్లు నిర్మాణం చేస్తే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కెసిఆర్ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో చేరితే మోడికి ఎక్కడ పేరు వస్తుందో అనే అక్కసుతో అవాస్ యోజన పథకంలో చేరక పోవడం, కెసిఆర్ ప్రకటించినటువంటి డబుల్ బెడ్ రూం ఇళ్ళను నిర్మించక పోవడం వల్ల ఇల్లు లేని నిరుపేదల సొంతింటి కల కలాగానే మిగిలి పోయిందన్నారు. అలాగే మోడీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన టువంటి అయుష్మాన్ భారత్ పథకంలో రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామయ్యం కాక పోవడంతో పేద ప్రజలకు వైద్య ఖర్చులు భారంగా మారుతున్నాయని రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం రాబోతుందని ఆధికారంలోకి బిజెపి పార్టీ ఏర్పడిన వెంటనే పేద ప్రజలందరికి ఉచిత విద్య, ఉచిత వైద్యం తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జలపతిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మెట్‌పల్లి డివిజన్‌రెడ్డిలు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గడ్డం జలపతిరెడ్డి ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని మెట్‌పల్లి డివిజన్ రెడ్డిలు బుధవారం పరామర్శించి జలపతిరెడ్డి భార్య కవితకు రూ.1లక్ష 65వేలను ఆర్థిక సాయంగా ఆందజేశారు. అలాగే జలపతిరెడ్డి పెద్ద కూతురు జస్మిత పై చదువుల కోసం తాము అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి రెడ్డి డివిజన్ సభ్యులు నేరేళ్ళ మోహన్‌రెడ్డి, పన్నాల మాధవరెడ్డి, తిరుపతి, సతీష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవిరెడ్డి, మహేష్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, దుర్గ ప్రసాద్‌రెడ్డి, అజయ్‌రెడ్డి, రత్నాకర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 3వ వార్డులో ప్రజాగోస బిజెపి భరోసా కార్నర్ కార్యక్రమం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



బిజెపి రాష్ట్ర శాఖ నిర్వహిస్తు నటువంటి 11వేల శక్తి కేంద్రాల్లో స్ట్రీట్ కార్నర్ సమావేశం సందర్భంగా పట్టణంలోని 3వ వార్డులో శక్తి కేంద్రం ఇంచార్జి మన్నె గంగాధర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి నాయకుడు శీలం వేణు మాట్లాడుతూ ప్రధాని మోడీ, దేశ ప్రజల కోసం 18గం.ల శ్రమిస్తున్నారాని భారతదేశానికి మచ్చలేని అవినీతి రహిత పాలన అందిస్తున్నారాని తెలిపారు. గ్రామ పంచాయితీలకు కేంద్రప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే గ్రామాలలో ఎల్ఈడి లైట్లు, సిసిరోడ్డులు, రైతు నివేదికలు, వైకుంఠాదామాలు పలు అభివృద్ధి పనులు కేంద్రం ప్రభుత్వం వల్ల జరుగుతున్నాయని కరోనా సమయంలో రేషన్ బియ్యం ప్రతి వ్యక్తికి 5 కిలోల చొప్పున రేషన్ బియ్యంను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే రామగుండం ఎన్టిపిసి ద్వారా 8500కోట్లతో 4000మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని మంజూరు చేశారాన్నారు. ప్రజా వైద్యం కోసం బిబినగర్‌లో ఎయిమ్స్ ఆసుపత్రిని ప్రారంభించారాని గత తొమ్మిది సం.లుగా తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం నిరాశ, ఆవినీతి కుటుంబ పాలన సాగుతుందని విమ ర్శించారు. 317 జీవో తెచ్చి ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలను చిన్నభిన్నం చేస్తున్నారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యుడు సాంబారి ప్రభాకర్, పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, నాయకులు సుఖేందర్‌గౌడ్, నియోజకవర్గ నాయకులు సురభి నవీన్, ఇల్లెందుల శ్రీనివాస్, జెఎన్.సునీత వెంకట్, మద్దెల లావణ్య, వెంకటేష్, మద్దెల లావణ్య, నారాయణ, తుకారాం సౌజన్య, బండారు రమేష్, నర్సయ్య, కొల్లెపు శ్రీనివాస్, వెంకటేష్, శేషు, ఆశోక్, అనిల్, వరలక్ష్మి, పాల్గొన్నారు.

## ప్లీనరీ సమావేశాల్లో పాల్గొన్న ఆర్జీ3 నాయకులు

రామగిరి,ఫిబ్రవరి22,ప్రభాతవార్త



ఢీల్లీలో ప్రారంభంమైనా ఐఎన్‌టీయూసీ 33వ, ప్లీనరీ సమావేశాల్లో రామగిరి మండలం లోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని నాయకులు మొదటి రోజు పాల్గొన్నారు. బుధవారం ఉదయం కాంగ్రేస్ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు సంజీవరెడ్డి అధ్యక్షతన ప్లీనరీ సమావేశాలు ప్రారంభమైయ్యావి. ఈక్రమంలో పాల్గొన్న ఆర్జీ3 ఐఎన్‌టీయూసీ నాయకులు నరేండ్ల శ్రీనివాస్ రావు, సిహెచ్ మల్లయ్య, సత్రం సమ్మయ్య, కర్ర రాజయ్య, సీనియర్ నాయకులు పివి గౌడ్,డి.మంగయ్య, రాళ్లబండి రవీందర్, వెంకటస్వామి, మందల కొమురయ్య, సందేల కుమార్, మడ్డి రాజ్‌కుమార్ గౌడ్, సర్వాన్ నాయక్, అనిల్, మొగిలిలు ముందుగా యూనియన్‌లోని కేంద్ర నాయకులను కలిసి పరిచయం చేసుకున్నారు. అయితే రామగిరి మండలంలోని ఆర్జీ3 ఏరియా నుంచి పాల్గొన్న ఐఎన్‌టీయూసీ సీనియర్ నాయకుడు మడ్డి రాజ్‌కుమార్ ఆకర్షనీయంగా పాల్గొన్ని యూనియన్‌పై తనకున్న అభిమానం, క్రమశిక్షణను కనబర్చారు.

## ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన జిల్లా పరిశీలకులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని మెట్‌పల్లి, వెల్లుల్ల ప్రాథమిక పాఠశా లలను, ఉన్నత పాఠశా లలను బుధవారం జిల్లా పర్య వేక్షణ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశా లల్లో తొలిమెట్టు కార్యక్రమం అమలు, ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి ప్రత్యేక తరగతుల నిర్వ హణను పరిశీలించి తగు సూచనలు చేశారు. విద్యార్థుల స్థాయికి తగిన సామర్థ్యాలు సాధించే ందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, ఉపాధ్యాయలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, కడకుంట్ల అభయ్‌రాజ్, గాజోజి పరమేశ్వర్, ఈగ శ్రీధర్, హెచ్ఎం రాంచందర్‌రావు, మారుతి ప్రసాద్, నాంపల్లి మారుతి, బాలకిషన్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇంటర్వ్యూలు

ముత్తారం, ప్రభాతవార్త.

మైనార్టీ కార్పొరేషన్ లక్ష యూనిట్లకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు దారులు పూర్తి డాక్యుమెంట్లతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఆయన కోరారు.

# దళిత బంధు 2వ విడత వేగవంతం చేయాలి

### -- తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు రాచపల్లి సాగర్



జమ్మికుంట, ప్రభాత వార్త:

దళిత బంధు రెండో విడత నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు రాచపల్లి సాగర్ అన్నారు. జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం దళితుల అభివృద్ధి లక్ష్యంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. దళిత బంధు పథకాన్ని అమలు చేయడానికి మొదటగా పైలట్ ప్రాజెక్ట్‌గా హుజురాబాద్ ను ఎంచుకోవడం జరిగిందని, కానీ దళిత బంధు పథకంలో భాగంగా మినిడెయిరీ, రిటైల్ షాపులు ఎంచుకున్నటువంటి లబ్ధిదారులకు మాత్రం ప్రభుత్వం 50 శాతం నిధులు మాత్రమే మంజూరు చేయడం జరిగిందన్నారు. లబ్ధిదారులు అందిన ఆ సగం నిధులతో అర కొర సరుకులతో వ్యాపారాలను నడపడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. లబ్ధిదారులు మాత్రం సంబం ధిత ఎంపిడివో ఆఫీసీల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా రెండవ విడత పై స్పష్టత రావడం లేదని దళితులు వాపోతున్నారు. సంబంధిత అధికారుల నుండి నిస్సహాయత స్పష్టమౌతుందని అన్నారు. ఇకనైనా దీనిపై దృష్టి సారించి వెంటనే రెండవ విడతను వేగవంతం చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్, ఇల్లందకుంట మండల అధ్యక్షులు మడిపల్లి చక్రపాణి, మండల నాయకులు మొలుగురి రాజేందర్, రాం శివ, కొలుగురి రవీందర్, దాసారపు రాకేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలి

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి

పెగడపల్లి - ప్రభాతవార్త :



ప్రభుత్వం అంధించే సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి అన్నారు. మండలంలోని ల్యాగలమర్రి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు పుప్పాల అంజి అధ్వర్యంలో గ్రామ అనుబంధ శాఖ కార్యవర్గాలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలని, కార్యకర్తలు ఐక్యతతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునాచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి, నంచర్ల సింగల్‌విండో చైర్మన్ మంత్రి వేణుగోపాల్, సర్పంచ్ ఉమ్మెంతుల వనజ భాస్కర్ రెడ్డి, ఎంపిటిసీ మందపల్లి అంజయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి, బండి వెంకన్న, నాయకులు గోలి సురేంధర్ రెడ్డి, తిరుపపతి నాయక్, రాజు అంజనేయులు, రాజశేఖర్ గౌడ్, రవి, గుర్రాల లింగారెడ్డి, గోపాల్‌రెడ్డి, నేరేళ్ల మహేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందుల పంపిణీ

రామగిరి,ఫిబ్రవరి22,ప్రభాతవార్త



పశు యజమానులు నట్టల నివారణ మందులను వినియోగించుకోవాలని మండల పశుసంవర్ధకశాఖ, పశు వైద్యాధికారి దుర్గా ప్రసాద్ అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే మండలంలోని బుధవారంపేట్ గ్రామంలో బుధవారం నట్టల నివారణ మందులను పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండల పశు వైద్యాధికారి దుర్గా ప్రసాద్ పంపిణీ చేప్పట్టాగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గోన్న ఎంపిపి ఆరేళ్ళి దేవక్క మందుల పంపిణీని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపిపి, పశు వైద్యాధికారి మాట్లాడుతూ మండలంలో 28వ తేది వరకు నిరంతరంగా ఉచితంగా నట్టల నివారణ మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశంను పశుయజమానులు నట్టల నివారణ మందుల పంపిణీ పమయంలో వినియోగించుకొని పశువులను ఆరోగ్యంగా కాపాడుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నారాయణ, మల్లికార్జున్, పలువురు పశుయజమానులు కొమురయ్య, రాజయ్య, బాలమల్లు, తదితరులున్నారు.

## మార్కెట్ కమిటి పాలకవర్గ నియామాకం

పెగడపల్లి - ప్రభాతవార్త :



పెగడపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటి పాలకవర్గాన్ని నియమిస్తున్నట్లు వ్యవసాయ శాఖ కార్యదర్శి యం.రఘునంధన్ రావు ఫిబ్రవరి 21న మంగళవారం ఉత్తర్యులు జారీ చేశారు. మార్కెట్ కమిటి అధ్యక్షులుగా లోక నిర్మల మల్లారెడ్డి( మద్దులపల్లి), ఉపాధ్యక్షులుగా రాజు అంజనేయులు ( రాములపల్లి) డైరెక్టర్లుగా ఏడుమ్యాకల పద్మ, ఇటిక్యాల కిరణ్, పలుమారు విజయ్, అజ్మీరా భూమ నాయక్, తడగొండ సాగర్, చెట్ల శ్రీనివాస్, పన్నాటి లావణ్య, మడిగల తిరుపతి, ఏరు కనుకయ్య, ముదుగంటి గోపాల్ రెడ్డి, నునుగొండ మోహన్, వెల్మ సత్యనారయణ రెడ్డి, నంచర్ల సింగల్ విండో చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ దర్మపురి, పెగడపల్లి సర్పంచ్‌లను నియమించినట్లు ఉత్తర్యులు జారీ చేశారు.

## పాడే మోసిన జెడ్పీ చైర్మెన్ పుట్ట

### మృతురాలి పోరాటాన్ని గుర్తుచేసి సంతాపం ప్రకటించిన మధు

రామగిరి,ఫిబ్రవరి22,ప్రభాతవార్త



మండలంలోని సింగరెడ్డి పల్లి గ్రామంకు చెందిన నాంపెల్లి రాజేశ్వరి(కమ్మరి) అనారోగ్యంతో మరణించింది ఈక్రమంలో బుధవారం జరిగిన అత్యక్రియల్లో పాల్గోన్న జెడ్పీ చైర్మెన్ పుట్ట మధుకర్ పాడే మోశారు. వివరాల్లోకి వేళ్ళితే గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న రాజేశ్వరి బుధవారం మృతి చెందారు. విషయం తెలియడంతో సింగరెడ్డిపల్లికి చేరుకున్న ఆయన పార్ధిదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాంలోని సింగరేణి భూనిర్వాసితుల నిలబడిన అమె వారికి న్యాయం చేయాలని నిర్వాసితులకు న్యాయమైనా పరిమారం అందించాలని డిమాండ్ చేస్తూ తాను మరంణిచడానికైన సిద్ధంమని వాటర్ ట్యాంక్ ఎక్కి న్యాయం కొరకు పోరాడిందన్నారు. ఆ క్రమంలో నిర్వాసిత గ్రామస్తులకు కొంత న్యాయం జరిగిందన్నారు. అదే విధంగా పూర్తి స్థాయిలో న్యాయం కావాలని డిమాండ్ చేస్తూ తనతో పాటు సింగరేణి భవనన ముట్టడిలోనూ తాను పాల్గోన్నదని ఈక్రమంలో సింగరెడ్డిపల్లి గ్రామస్తులకు ఇటీవలే న్యాయం సర్క్యులర్ జారీ అయిందని అమె పోరాటాన్ని పుట్ట మధు గుర్తుచేసి అమె మృతికి సంతాపం తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శెంకేషి రవీందర్, మాజీ ఏఎంసీ చైర్మెన్ పూదరి సత్యనారాయణ గౌడ్, పలువురు నాయకులున్నారు.




## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### బిఎస్‌పి జిల్లా ఇంచార్జి మ్యాకల మునీందర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త




బహుజన సమాజ్ వాది పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని జిల్లా ఇంచార్జి మ్యాకల మునీందర్ అన్నారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యకర్తతల అత్యవసర సమావేశంలో మునీందర్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో పరిదిలోని అసెంబ్లీ నియోజకవర్గం శాసన సభ్యులు సాయన్న అంతిమ కార్యక్రమం నిర్వహించ లేదని అరోపించారు. బహుజన సమాజం రాజ్యాధికరం దిశగా ఏకం కావాలని అన్నారు. బహుజన రాజ్యధికారం వచ్చేల కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లింగంపెల్లి మధుకర్, మహేందర్, దేవరాజ్, చెక్కపల్లి శ్రీనివాస్, నంధ్యానాయక్, రాజబాబు, పట్టణ కన్వీనర్ అన్నల్దాస్ భాను, ప్రేమ్ కుమార్, జనార్ధన్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం వితరణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని 36వార్డు వెంకంపెట్ చెందిన నిరుపేద కార్మికురాలు బడ్నాల లత అనారోగ్యంతో మృతి చెందగా వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు బుధవారం పరమర్శించారు. ఇందిరమ్మ కాలని లోని ఒడ్నాల లత కుటుంబాని వార్డు కౌన్సిలర్ పరమర్శించి, 50 కిలోల బియ్యం అందజేశారు. వీరి వెంట కొక్కుల నర్సయ్య, శాంతముర్తి, భాస్కర్, శంకర్, రాజు, శ్రీధర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో అసమానత పట్ల బిఎస్పీ నాయకుల నిరసన

హుజూరాబాద్, ప్రభాతవార్త :



ఇటీవల మృతి చెందిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న అంత్యక్రియల్లో అసమానతల పట్ల బుధవారం బిఎస్పీ నాయకులు నిసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సాయన్న దళితుడు కావడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరుపకపోవడం భాదకరమని అన్నారు. ఈ కార్యనరకమంలో బిఎస్పీ నాయకులు మంద సమ్మయ్య, దొడ్డ సమ్మయ్య, అకినపల్లి శిరీష, బండారి సదానందం, మేకల రవీందర్, రామ్ శ్రీను, కరుణ, మేఘన, శ్రీనివాస్, సందెల వెంకన్న, సంజీవ్, సంపత్‌రెడ్డి, దుర్గయ్య, మారెపల్లి మొగిలయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి జర్నలిస్ట్

**- ప్రజాస్వామ్య పరిరక్షకులు పాత్రికేయులు - పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**



**బీర్‌పూర్,ప్రభాతవార్త :** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి జర్నలిస్టులని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన టియుడబ్ల్యూజే నూతన ప్రెస్‌క్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బీర్‌పూర్ మండల కార్యవర్గానికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రింట్,ఎలక్ట్రానిక్ పాత్రికేయులు సమాజ హితమే లక్ష్యంగా ప్రజలకు సమాచారం చేరవేయడంలో చేస్తున్న కృషి ఎనలేనిదని కొనియాడారు.భారత రాజ్యాంగంలో నాలుగో స్తంభంగా పేర్కొన్న పాత్రికేయ వృత్తి పవిత్రమైనదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.మారుమూల మండలమైన బీర్‌పూర్ ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసుకొని,తమ ఐక్యతను చాటుకున్న ప్రెస్‌క్లబ్ కార్యవర్గానికి ఎమ్మెల్సీ శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంతో పాటు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ పాత్రికేయులు అభినందనీయమన్నారు.ప్రభుత్వాలు చేస్తున్న చట్టాల అమలులో పాత్రికేయ రంగం కృషి వెలకట్టలేనిదన్నారు. పాత్రికేయులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసేలా అధికారులు దృష్టికి తీసుకెళ్తామన్నారు.ప్రెస్‌క్లబ్ ఏర్పాటుకు నిధులు సమకూర్చడంలో తమవంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హామీ ఇచ్చారు. పాత్రికేయులు నిరుపేదల పక్షాన నిలుస్తూ,అట్టడుగు వర్గాల గొంతుకగా నిలుస్తున్నారన్నారు. పాత్రికేయులు తమ కథనాలతో ప్రపంచంలో ఏ మూలన ఏమి జరిగిందో తెలియజేస్తూ, తమ జీవితాలను సమాజానికి అంకితం చేసిన పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేలా,ఇటు అధికారులను అటు,ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ సక్రమ మార్గంలో నడిపిస్తూ, ప్రజాసామ్య పరిరక్షణ కోసం పాత్రికేయులు కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జెడ్పిటిసి పాత పద్మరమేష్,ఎంపిపి రమేష్,వైస్ ఎంపిపి బల్మూరి లక్ష్మణరావు, తుంగూర్ సర్పంచ్ శ్రీమతిజితేంధర్, ఎంపిటిసి ఆడెపు మల్లేశ్వరితిరుపతి, కమలాకర్, టియుడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రదీప్, ఉపాధ్యాక్షులు హరి,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శోభన్,బీర్‌పూర్ ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# రచ్చపల్లి గ్రామంలో ఉచిత కుట్టుశిక్షణ నిర్వాహణ భేష్

**- సింగరేణి సేవాసమితి అధ్యక్షురాలు తన్నీరు శ్రీదేవి**



**మంథని రూరల్ - ప్రభాతవార్త:** మండలంలోని ఆర అండ్ఆర్ రచ్చపల్లి కాలనీలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టుశిక్షణ శిభిరాన్ని బుధవారం ఆర్జీ-3జిఎం టివిరావు సతీమణి సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు తన్నీరు శ్రీదేవి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 3నెలల్లో కుట్టు శిక్షణ పొందిన మహిళలు స్వతంత్రంగా బ్లౌజులు, డ్రెస్‌లు కుట్టడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా రచ్చపల్లి గ్రామంలోని మహిళలను వారికి అన్ని విధాలుగా అండగా ఉంటున్న స్తానిక సర్పంచ్ కనవేన శ్రీనివాస్‌ను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కనవేన శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ సహాకారంతో రచ్చపల్లి గ్రామంలో మహిళలకు ఉచిత కుట్టుశిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. దీనితో అనేక మంది మహిళలకు ఉపాది లభించిందని దీనిక సహాకరిచిన ఆర్జీ-3 జిఎం టివి రావు కు ఆయన గ్రామం పక్షాన ధన్యవాదాలు తెలిపారు. కాగా రచ్చపల్లి గ్రామ మహిళలకు ఉచితంగా ఫ్యాషన్‌డిజైనింగ్, మగ్గం వర్క్, బ్యూటీషియన్, సారీరోలింగ్ లాంటివి శిక్షణ ఇచ్చే విధంగా సింగరేణి సంస్థ ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమలో పర్సన్ డిపార్టుమెంట్ అధికారి కావూరి మారుతి, గొడుగు స్వప్న, వార్డు సభ్యులు వడ్లకొండ సునిత, కొల్లూరి బాగ్యతో పాటు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకమై ప్రజల సమస్యల పరిష్కారం కోసమే మీరు-నేను కార్యక్రమం





**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**బీర్‌పూర్,ప్రభాతవార్త :** ప్రజలతో మమేకమై ప్రజల సమస్యల పరిష్కారం కొరకు "మీరు-నేను" అనే కార్యక్రమంలో భాగంగా బీర్‌పూర్ మండల కేంద్రంలో చేపట్టామని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.బీర్‌పూర్ మండల కేంద్రంలో మీరు నేను కార్యక్రమంలో భాగంగా పల్లెనిద్ర చేసిన ఎమ్మెల్యే సంజయ్ బుధవారం ఉదయం బీర్‌పూర్ గ్రామంలో పలు వార్డులలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ అధికారుల ద్వారా వాటిని పరిష్కరిస్తూ గ్రామంలో పర్యటించారు.గ్రామంలో సెలూన్ షాప్‌కు వెళ్లిన ఎమ్మెల్యే నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వం ఇస్తున్న ఉచిత విధ్యుత్ కార్యక్రమంపై అడిగి తెలుసుకోగా నాయి బ్రాహ్మణులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు,ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.గ్రామంలో గొర్లకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సబ్సిడీ గొర్ల పథకంపై ఆరా తీయగా యాదవ సంఘం నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.అనంతరం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో కెడిసిసి జిల్లా మెంబర్ రాంచందర్‌రావు,జిల్లా రైతుబంధు సమితి సభ్యులు రమణ,సర్పంచ్ శిల్ప రమేష్,ఉప సర్పంచ్ హరీష్,మండల పార్టీ అధ్యక్షులు నారపాక రమేష్,యూత్ అధ్యక్షులు రామచంద్రంగౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు సుధాకర్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ ఎంపిపిపై అవిశ్వాసం

**- కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన ఎంపిటిసిలు**



**హుజూరాబాద్, ప్రభాతవార్త:** హుజూరాబాద్ మండల పరిషత్ అధ్యక్షురాలు ఇరుమళ్ళ రాణిపై పలువురు ఎంపిటిసిలు బుధవారం జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్‌కు అవిశ్వాస తీర్మాణ నోటీసును అందజేశారు. హుజూరాబాద్ మండలంలో 12 మంది ఎంపిటిసిలు ఉన్నారు. కాగా ఎంపిపి రాణి నిరంకుశంగా వ్యవహరిస్తూ తమని ఇబ్బందుల పాలు చేస్తుందని ఆరోపిస్తూ పదిమంది ఎంపిటిసి సభ్యులు కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మాణ నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో బండి రమేష్, మంతెన శ్రీనివాస్, నోముల నాగరాజు, గుడిపాటి సరిత, వైద్యుల శిరీషరావు, గద్దల లలిత, కాసం పద్మ, మన్యాల రాధమ్మ, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# దేశాభివృద్ధి యువతదే కీలకపాత్ర

**- సమాజంలో కుల,మతాలకతీతంగా సోదరా భావంతో మెలగాలి**

**- సామాజిక దురాచారాలను రూపుమాపాలి**

**- సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సమాజంలోని ప్రతి ఒక్కరు కులాలకు అతీతంగా సోదర భావంతో మెలగాలని సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ అన్నారు.సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో జగిత్యాల గీతా భవన్లో సంత్ రవిదాస్,సంత్ సేవాలాల్,సంత్ గాడ్గే బాబా,రామకృష్ణ పరమహంస,స్వామి దయానంద సరస్వతి,చత్రపతి శివాజీ మొదలైన సమతా మూర్తుల జయంతి ఉత్సవాల సందర్భంగా 20 మంది శ్రమ జీవులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో వున్న అన్ని కులాల వారు సోదరభావంతో కలిసి మెలిసి ఉండాలని కోరారు.వెయ్యి సంవత్సరాలుగా సమాజంలో వున్న అంటరానితనం,కుల వివక్షత మొదలైన దురాచారాలను నిర్మూలించి, సామాజిక గౌరవంతో జీవించినప్పుడే దేశం ప్రగతి చెందుతుందన్నారు.అన్ని కులాల్లో మహనీయులు జన్మించారని,కులం కన్న గుణం మిన్న అని చాటి చెప్పిన మన పూర్వీకుల అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు.సామాజిక సమరసతలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలో పారిశుద్ధ్య కార్మికులకు,మోచి వారికి వస్త్రాలు బహుకరించి వారిని సత్కరించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు కనికరం లచ్చన్న,జిల్లా అధ్యక్షులు గంగాధర్,ఉపాధ్యాక్షులు నాగకిషన్, భూమ్‌రెడ్డి, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఈ నెల 24న రామగుండంలో ప్రధాన మంత్రి ఉపాధి పథకంపై అవగాహన

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఫిబ్రవరి 24న రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 11గంటలకు ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మెనేజర్ మధుసూదనాచారి నేడోక ప్రకటనలో తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం కింద తయారీ, సేవా రంగ పరిశ్రమల స్థాపనకు కేంద్ర ప్రభుత్వం అందిఉస్తున్న సబ్సిడీలపైన అవగాహన కల్పించనున్నామని, 18 సంవత్సరాలు నిండిన ఉత్సాహవంతులైన యువతీ, యువకులు, చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించేందుకు ఆసక్తి గల వారు స్వచ్ఛంద సంస్థలు, స్వశక్తి మహిళా సంఘాలు, సొసైటీ రిజిస్ట్రేషన్ కింద రిజిస్టర్ అయిన సంస్థలు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉపాధి కల్పన పథకాల కింద ఇది వరకు పొందిన వారు దరఖాస్తు చేసుకోవడానికి వీలు లేని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా లాభాలు, దరఖాస్తు విధానం, ఇది వరకు ప్రారంభించి వ్యాపార వివరాలు వివరించేందుకు, యువతకు అవగాహన కల్పించేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# హత్ సే హత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి

**- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తిప్పారపు సంపత్**



**హుజూరాబాద్, ప్రభాతవార్త:** వచ్చే నెల మొదటి వారంలో కరీంనగర్‌లో జరిగే హత్ సే హత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తిప్పారపు సంపత్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అవినీతి, ఆరాచకాలను ప్రజలకు వివరిస్తూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేస్తున్నారని అట్టి యాత్రను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ ప్రజల, రైతుల, విద్యార్థులు పడుతున్న కష్టాలను తెలుసుకుంటూ వారికి ఓదార్పును ఇస్తూ ఈ దోపిడి ప్రభుత్వాలు ఏ విధంగా మోసం చేస్తున్నాయో ప్రజలకు వివరంగా చెప్పుతున్నారని ఆయన తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు చెప్పుతూ భరోసా కల్పిస్తూ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈ పాదయాత్రలో రైతులు, విద్యార్థులు, యువకులు, కార్మికులు, కర్శకులు, మేధావులు, కవులు, కళాకారులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే దాసరి





**- మడక నుండి గుంపుల బిటి రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే**

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలోని గుండ్లపల్లి, కనగర్తి గ్రామంలో బుధవారం పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనను ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డిని ఆహ్వానించి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం గుండ్లపల్లిలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ డిఎంఫ్టి, మండల పరిషత్ నిధుల ద్వారా 12 లక్షల రూపాయల సిసి రోడ్ల పనులకు శంఖుస్థాపన చేశారు. అదే విధంగా కనగర్తి గ్రామంలో పల్లె ధవాఖానా (ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం) ప్రారంభోత్సవం, గ్రంథాలయం, వ్యాపార సముదాయాల భవనం, సిసి రోడ్ల నిర్మాణం 44 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసి మాట్లాడుతూ..... తక్షణమే అభివృద్ధి పనులు పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాలలో జరిగిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి తెలిపారు. వ్యవసాయం పండగల జరగాలనేది కేసీఆర్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. రైతులకు ఆపద్బాంధవుగా కేసీఆర్ ఉన్నారన్నారు. గ్రామాల్లో అవసరమైన మౌళిక వసతులను అందించారు. అనంతరం మడక నుండి గుంపుల గ్రామం వరకు బిటి రోడ్డు పనులను ఎమ్మెల్యే పరిశీలించి నాణ్యమైన రోడ్డు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకా దేవి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ పులుగు తిరుపతి రెడ్డి, ఎంపిటిసి ఆరెల్లి సరోజన మొండయ్య, సర్పంచ్ కోట దామోదర్ రెడ్డి, నోముల పద్మావతి, ఇంద్రారెడ్డి, రైతు సమన్వయ కమిటి మండల అధ్యక్షులు కావేటి రాజు, గుండేటి మధు యాదవ్, పత్తి సమ్మిరెడ్డి, పోతుగంటి రాజు, పిట్టల రవి కుమార్, డాక్టర్ సతీష్, యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, తాళ్ళపల్లి సదయ్య, రావుల స్వామి, బుద్దే పోశెట్టి, క్రాంతి, ప్రజా ప్రజానిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ విజేతను అభినందించిన రామగుండం ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఇటీవల హర్యానా రాష్ట్రం కురుక్షేత్రలో జరిగిన నాల్గవ ఇంటర్నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2023 పోటీలలో పలు పతకాలను సాధించిన రామగుండం ప్రాంతానికి చెందిన కంటెవాడ రాధను బుధవారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. రాబోయే కాలంలో రాధా మరిన్ని పతకాలను సాధించి, రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి పేరు తీసుకు రావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో కంటెవాడ బుగ్గాజీ, అంబేద్కర్ సంఘం నాయకులు మైస రాజేష్, బిఆర్ఎస్ నాయకులు అదర్సండే సమ్మారావు, దోమ్మేటి వాసు తదితరులున్నారు.



# నిరుపేద యువతి పెళ్లికి మున్నూరుకాపుల పుస్తె, మట్టెల సాయం



**జగిత్యాల,ప్రభాతవార్త :** ప్రార్థించే చేతుల కంటే సాయం చేతులే మిన్న అన్న నానుడిని జగిత్యాల మున్నూరుకాపు సంఘ సభ్యులు నిజం చేశారు. జగిత్యాల పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన కట్టంగుర్ రవీంధర్-లక్ష్మిల కూతురు జోష్ణ వివాహం ఈనెల 24 జరుగనుంది. రవీంధర్ నిరుపేద కుటుంబానికి చెందినవాడని తెలుసుకున్న మున్నూరుకాపు మహాసభ సభ్యులు తమవంతుగా పెళ్లి కూతురుకు పుస్తె,మట్టెలు అందించాలని నిర్ణయించారు. అనుకుందే తడువుగా మున్నూరుకాపు మహా సభ నాయకులు బండారి రాజకుమారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంతసురేష్, జిల్లా అధ్యక్షులు బాధినేని రాజేంధర్ చేతుల మీదుగా నూతన వధువుకు పుస్తె,మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా మున్నూరుకాపు మహాసభ నాయకులు మాట్లాడుతూ నిరుపేదలు, ఆర్థిక ఇబ్బందులలో ఉన్న మున్నూరుకాపులకు ఎల్లప్పుడు సహాయం చేసేందుకు సిద్దంగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి, వర్తక వ్యాపార సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దీటి అంజయ్యపటేల్, పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్, కౌన్సిలర్‌లు బండారి నరేంధర్, తోట మల్లికార్జున్, చుక్క నవీన్, జిల్లా ఉపాధ్యాక్షులు సిరిపురం రాజేశం, జిల్లా కార్యదర్శి బారతపు లింగారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి అమిరిశెట్టి మల్లారెడ్డి, పట్టణ ఉపాధ్యాక్షులు చిట్ల రవి, బట్టి వాడ సంఘం అధ్యక్షులు చిట్ల అంజన్న, పోచమ్మ వాడ సంఘం అధ్యక్షులు కొక్కు గంగాధర్, కళ్యాణ మండపం డైరెక్టర్ ములాసపు రాజన్న, ఆరె రాజు, మాసం రమేష్, చిట్యాల భూమరెడ్డి, కాశేట్టి తిరుపతి, జంగిలి రవి, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే రమేష్‌బాబు



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంత్రి కేటిఆర్ ప్రత్యేక చొరవతో కార్పోరేట్ సామాజిక బాధ్యత(సిఎస్ఆర్) నిధుల నుండి రూ.5 కోట్లతో నిర్మించే ప్రభుత్వ ఉన్నత పాఠశాల సముదాయాల భవనానికి వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు బుధవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య, జిల్లా విద్యాధికారి రాధాకిషన్, జడ్పీటీసీలు, ఎంపీపీలు, కౌన్సిలర్లు, సెస్ డైరెక్టర్లు, ఫ్యాక్స్ చైర్మన్లు, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విదేశాల్లో పని చేసేందుకు ఆసక్తి, అర్హత గల
# వారు పేర్లు నమోదు చేసుకోవాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** విదేశాల్లో పని చేసేందుకు ఆసక్తి, అర్హత గల వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు నేడొక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా గల్ఫ్ దేశాలతోపాటు ఆస్ట్రేలియా, హంగేరీ, రొమేనియా, కెనడా, జర్మనీ, జపాన్, యూకే వంటి వివిధ దేశాలలో ప్రభుత్వ, ప్రైవేట్ రిజిస్టర్ ఏజెన్సీలతో భాగస్వామ్యాన్ని కుదుర్చుకొన్నదని, నైపుణ్యం కలిగిన కార్మికులకు ప్రత్యేకంగా ఫిట్టర్లు, ఎలక్ట్రిషియన్లు, జెసిబి డ్రైవర్లు, మెకానికల్ సూపర్ వైజర్లు, వెల్డర్‌లను రిక్రూట్ చేయడంలో సహాయం అందిస్తామని, ఆసక్తి గల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో గానీ, మొబైల్ యాప్‌లో నమోదు చేసుకోవాలని, లేకపోతే రెజ్యూంను మెయిల్‌కు పంపాలని, ఇతర వివరాలకు 9100798204, 9951909863, 8328602231లకు మరిన్ని వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించాలని తెలిపారు.

## ట్యూటర్ పోస్టులకు
# దరఖాస్తులు సమర్పించాలి

**- రామగుండం వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** కలెక్టర్ ఆదేశాల మేరకు రామగుండం వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న 14 ట్యూటర్ పోస్టులకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఫిబ్రవరి 23 నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని, అర్హత గల అభ్యర్థులు మార్చి 15లోగా తమ దరఖాస్తులను సమర్పించాలని రామగుండం వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న 4 అనాటమీ, 2 ఫిజియాలజీ, 3 బయో కెమిస్ట్రీ, 2 ఫార్మాకాలజీ, 3 ఫోరెన్సిక్ మెడిసిన్, ట్యూటర్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు, ఎమ్మెస్సీ మెడికల్ అర్హత గల అభ్యర్థులు విద్యార్హతలు, కుల సర్టిఫికేట్, 1 నుంచి 10వ తరగతి స్టడీ సర్టిఫికేట్ ఒక జత జిరాక్స్‌తోపాటు ఒరిజినల్ డాక్యుమెంట్‌లతో దరఖాస్తును రామగుండం ప్రభుత్వ వైద్య కళాశాలలో సమర్పించాలని, మరిన్ని వివరాలకు జిల్లా వెబ్‌సైట్‌లో ప్రదర్శించడం జరిగిందని తెలిపారు.

# ఫిబ్రవరి 25న ప్రైవేట్ ఉద్యోగాలకు ఎంపిక ప్రక్రియ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 25న పెద్దపల్లి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థల ఐటిఐలో ప్రైవేట్ కంపెనీలో ఖాళీగా ఉన్న 30 పోస్టులకు సంబంధించి ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, ఆసక్తి గల వారు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు, 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు అర్హులని, పెద్దపల్లి జిల్లాలోని విజయ్ కుమార్ ఏజెన్సీ రిక్రూటర్ డైవలప్‌మెంట్ అధికారి ఎల్ఐసి ఆఫ్ ఇండియా కింద ఆర్‌సిఎగా పని చేయాల్సి ఉంటుందని, ఆసక్తి గల అభ్యర్థులు ఫిబ్రవరి 25న బస్టాండ్ వద్ద ఉన్న ఐటిఐలో నిర్వహించే ఎంపిక ప్రక్రియకు హాజరు కావాలని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 863944807, 8985336947, 9502642441లలో సంప్రదించాలని సూచించారు.

# ఓడేడులో ముగిసిన కంటి వెలుగు

**- పది రోజుల్లో 1641 మందికి స్క్రీనింగ్ టెస్ట్‌లు**

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం ముగిసిందని క్యాంప్ ఆఫీసర్ డాక్టర్ కొట్టె కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ తెలిపారు. పది రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 1641 మందికి స్క్రీనింగ్ టెస్ట్‌లు చేసినట్లు తెలిపారు. ఇందులో 186 మందికి రీడింగ్ గ్లాసెస్, 152 మందికి దూరం దగ్గర చూపుకై సంబంధించిన డిస్క్రిప్షన్ అద్దాల కోసం ఆర్డర్ పెట్టినట్లు వారు తెలిపారు. ఆపరేషన్ అవసరమున్న 128 మందిని రిఫర్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన సర్పంచ్, ఎంపిటిసిలకు వారు ధన్యవాదాలు తెలిపారు. నేటి నుంచి పారుపల్లి గ్రామ పంచాయతీలో ఆరు రోజుల పాటు కంటి వెలుగు నిర్వహించడం జరుగుతుందని, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.



# పార్టీ కోసం కాదు. ప్రజాగోసల కోసమే కార్నర్ మీటింగ్

**- రెడ్డబోయిన గోపి**



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** బిజెపి పార్టీ రాష్ట్రంలో నిర్వహిస్తున్న కార్నర్ మీటింగ్‌లో భాగంగా ఆవునూరు గ్రామంలో శక్తి కేంద్రం ఇంచార్జి సొల్ల క్రాంతి ఆధ్వర్యంలో ప్రజాగోస బిజెపి భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ బిజెపి పార్టీ ఈ కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేసింది ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ విధివిధానాల వల్ల పడుతున్న గోసలను బిజెపి పార్టీ నాయకులు ప్రజలతో మమేకమై తెలుసుకొని వారి కష్టాలను తీర్చడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చే కార్యాచరణ రూపొందించి ప్రజల పక్షాన నిలిచి కార్యాచరణను అమలుపరిచి ప్రజలకు లబ్ధిచేకూర్చే వరకు ప్రజలతో కలిసి ప్రభుత్వంతో చట్టబద్ధంగా పోరాడి అంతిమంగా ప్రజలకు బిజెపి పార్టీ మీకు మేమున్నామని భరోసా కలిగించడానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నికల కోసం ఓట్ల కోసం సీట్ల కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం లేదని ప్రస్తుతం గ్రామాల్లో ఎలాంటి ఎన్నికలు జరిగే సమయం కాదని అయినను బిజెపి పార్టీ నాయకులు ప్రజల మధ్యన ప్రజల కోసం నిలుస్తున్న విషయం ప్రజలు గమనించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి, ఇచ్చిన నిధులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా గొప్పలు చెప్పుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారని ప్రజలు ఇది గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు చిన్ని అంజిరెడ్డితో పాటు పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూగజీవాలకు నట్టల నివారణ మందును వేయించాలి

**- జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో మూగజీవాలకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం తరపున ఉచితంగా నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ ఎంపీపీ పడగల మానసలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత సబ్బండ వర్గాలను ఆదుకుంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ యాదవులకు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. పశువులు రోగాల బారినపడకుండా ఉండేందుకు ప్రభుత్వం ముందస్తుగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులు, యాదవులు పశువులకు తప్పకుండా నట్టల నివారణ మందులను వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలమల్లు, ఎంపిటిసి లావణ్య ఆంజనేయులు, మండల యాదవ సంఘం అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్, యాదవ సంఘం మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి యాదవ్, డాక్టర్ సంతోష్, వార్డు సభ్యులు, యాదవ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్‌గా ఎర్ర శ్రావణ్



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్‌గా ఎర్ర శ్రావణ్‌ను నియమిస్తూ బుధవారం సోషల్ మీడియా నియోజకవర్గ ఇంచార్జి బొజ్జ మల్లేశం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎర్ర శ్రావణ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో సోషల్ మీడియా కన్వీనర్ నియామకానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్‌కు సాగరం వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి నావంతుగా కృషి చేస్తానని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సోషల్ మీడియా వేదికగా కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ నాగుల సత్యనారాయణగౌడ్, అర్బన్, రూరల్; కోనరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు పిల్లి కనకయ్య, వకుళాభరణం శ్రీనివాస్, షేక్ ఫిరోజ్ పాషా, కనికరపు రాకేష్, నాగుల రాముగౌడ్, ఎర్రం ఆగయ్య, కత్తి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తిప్పాపూర్‌లో బిజెపి స్ట్రీట్ కార్నర్ మీటింగ్



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్‌లో గల 167, 168 బూత్ కమిటీలలో శక్తి కేంద్రం ఇంచార్జి మైలారం శ్రీనివాస్, బూత్ కమిటీ అధ్యక్షులు నేరెళ్ళ సాయి, నాగుల మోక్షిత్ ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ బిఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ రానున్న ఎన్నికల్లో ప్రజలు బీజేపీని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో అసెంబ్లీ ఇంచార్జి ప్రభారి మీసాల చంద్రయ్య, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్‌బాబు, సమావేశం ఇంచార్జి గోపు బాలరాజు, నాయకులు అన్నారం శ్రీనివాస్, రామతీర్థపు హరీష్, వివేకరెడ్డి, బిళ్ళ కృష్ణ బిజెపి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందుల పంపిణీ

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలంలో ఈ నెల 22వ తేదీ నుండి మార్చి 2వ తేదీ వరకు గొర్రెలకు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమానిని నిర్వహిస్తున్నట్లు చందుర్తి పశువైద్యాధికారి నితిన్ కుమార్ తెలిపారు. 22న చందుర్తి, రామన్నపేట, 23న మూడపల్లి, అనంతపల్లి, కొత్తపేట, 24వ తేదీన కట్టలింగంపేట, లింగంపేట, 25వ తేదీన కిష్టంపేట, రామారావుపల్లి, 27వ తేదీన బండపల్లి, ఎన్గల్, 28వ తేదీన ఆశిరెడ్డిపల్లి, మల్యాల, మార్చి 1వ తేదీన జోగాపూర్ , 2వ తేదీన సనుగుల, దేవునితండా గ్రామాల్లో శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని గొర్రెల కాపర్లు, యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వరంగల్ సంఘటనపై భగ్గుమన్న యూత్ కాంగ్రెస్ నాయకులు



**తంగళపల్లి, ప్రభాతవార్త :** వరంగల్‌లో యూత్ కాంగ్రెస్ నాయకులు తోట పవన్ కుమార్‌పై బీఆర్ఎస్ నాయకుల దాడి ఘటనపై తంగళపల్లి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. జరిగిన సంఘటనకు నిరసనగా మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటాన్ని యూత్ కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, తన అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ లీడర్లపై దాడులకు ప్రయత్నిస్తే.. దాడులకు ప్రతి దాడులు చేస్తామంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మునిగల రాజు, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రెడ్డిమల్ల భాను, టౌన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ చిందం శ్రీనివాస్, ఆరెపల్లి బాలు, సతీష్ తదితరులు ఉన్నారు.

## 26 సార్లు రక్తదానం చేసిన సద్ది మధు



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** ముస్తాబాద్ పట్టణానికి చెందిన సద్ది మధు అనే యువకుడు ఇప్పటికి ఇరవై ఆరు సార్లు రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచాడు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పేషెంట్‌కు అత్యవసరంగా రక్తం అవసరం పడగా విషయం తెలుసుకున్న సద్ది మధు ఆ పేషెంట్‌కు రక్తదానం చేసి ఆదుకున్నాడు. ఇప్పటితో 26 సార్లు రక్తదానం చేసిన మధును డాక్టర్ చింతోజు శంకర్, డాక్టర్ చింతోజు రాజారాం అభినందించగా, తుమ్మ రాజేందర్, ఏళ్ళ బాల్‌రెడ్డి, ఉచ్చిడి బాల్‌రెడ్డితో పాటు పలువురు ప్రశంసించారు.

## రేవంత్‌రెడ్డి పాదయాత్రను విజయవంతం చేయాలి



**వేములవాడ, ప్రభాతవార్త :** మార్చి 5వ తేదీన జరిగే రేవంత్‌రెడ్డి పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం వేములవాడలో పాదయాత్ర గురించి కార్యకర్తల సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మార్చి 1వ తేదీన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోకి హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా రేవంత్‌రెడ్డి వస్తున్నారని తెలిపారు. 4వ తేదీన సిరిసిల్ల, 5వ తేదీన వేములవాడలో రేవంత్‌రెడ్డి పాదయాత్ర ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రేవంత్ పాదయాత్రను విజయవంతం చేసేందుకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి అపూర్వ స్పందన

**సుల్తానాబాద్, ప్రభాతవార్త :**

సుల్తానాబాద్ మండలంలోని ఐతరాజ్‌పల్లి గ్రామంలో గడపగడపకు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి అపూర్వ స్పందన లభించింది. రామాల యంలో సీతారామలయంలో సీతారామస్వామి దేవాలయంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రత్యేక పూజలు నిర్వహించి హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా గడపగడపకు కాంగ్రెస్ పార్టీ పల్లె పల్లె విజ్జన్న 2వ విడత పాదయాత్ర ప్రారంభించి విజయరమణారావవు మాట్లాడుతూ ఐతరాజ్‌పల్లి గ్రామంలో గడపగడపకు వెల్లి ప్రతిఒక్కరిని కలిసి వారి కష్టసుఖాలను తెలుసు కుంటూ తెలంగాణ రాష్ట్రం వస్తే మాగ్రామం అభివృద్ధి జరుగుతుంది అనుకుంటే ఎలాంటి అభివృద్ధి జరగలేదని అభివృద్ధి చేస్తాం అంటూ వచ్చిన నిధులను దోచుకుంటున్నారని అన్నారు.



గ్రామంలో ఇప్పటివరకు కొంతమంది ఆసరా పెన్షన్ రావడం లేదని వృద్ధులు, వికలాంగులు బాధలు చెప్పుకున్నారు. గ్రామంలో సరైన డ్రైనేజీలు లేక ఎక్కడ నీరు అక్కడే నిలిచి పోతుందని బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు దళితబంధు ఇస్తామని మభ్యపెడుతున్నారని, ఉపాధిహామీకి సంబంధించి గ్రామంలో పనిచేసిన డబ్బులు రావడంలేదని మహిళలు వాపోయారు. స్థానిక శాసన సభ్యులు ఐతరాజ్‌పల్లి గ్రామానికి గ్రామఅభివృద్ధి కోసం ఎన్ని నిధులు కేటాయించారో చెప్పాలని ఈ గ్రామానికి సరైన రోడ్డు మార్గం లేక గ్రామస్తులు చాలా ఇబ్బందులు పడు తున్నారని అన్నారు. ఎమ్మెల్యేకు ఇసుకమీద ఉన్న ధ్యాస అభివృద్ధి చేయడంలో లేకపో యే ఇసుక మాఫియా చేస్తు అధిక మొత్తంలో దోచుకుంటు న్నారన్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు సత్య నారాయ ణరెడ్డి, వేముల రామూర్తి, అంతటి అన్నయ్య గౌడ్, గోపగాని సారయ్యగౌడ్, మినుపాల స్వరూపప్రకాష్‌రావు, దన్నాయక్ దామోదర్‌రావు, చిలుక సతీష్, కల్వల శ్రీనివాస్, వెగోళం అబ్బయ్యగౌడ్, చిలుక సతీష్, కాంగ్రెస్ నాయకలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## బిఎస్‌పి మండల అధ్యక్షునిగా భాస్కర్

**శంకరపట్నం, ప్రభాత వార్త:**



బహుజన్ సమాజ్ పార్టీ శంకరపట్నం మండల అధ్యక్షునిగా దేవునూరి భాస్కర్ నియామక మయ్యారు. ఈ సందర్భంగా మానకొండూరు నియోజక వర్గం అధ్యక్షులు బోనగిరి ప్రభాకర్ మాట్లాడుతూ మానకొండూరు నియోజకవర్గం మండలం బిఎస్‌పి పార్టీ మండల శాఖ అధ్యక్షునిగా కన్నాపూర్ గ్రామ నివాసి దేవునూరి భాస్కర్‌ను నియామకం చేసినట్లు పేర్కొన్నారు. భాస్కర్ కొన్ని ఏళ్ళ నుండి బిఎస్‌పి పార్టీకి సేవలందిస్తున్నడని ఆయన సేవలను గుర్తించి జిల్లా కమిటి ఆదేశం మేరకు మండల అధ్యక్షుడుగా నియామకం చేసి నియామక పత్రాన్ని అందజేసినట్లు ప్రభాకర్ తెలిపారు. భాస్కర్ మాట్లాడుతూ.... తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకు రావాలి

### - పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



యువత పోటీ పరీక్షలలో విజయం సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత సూచించారు. పెద్దపల్లి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో బుధవారం ఎంపీ వెంకటేష్ నేత పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడి, పలు సూచనలు చేశారు. మాజీ గ్రూప్ 1 ఆఫీసర్‌గా వారి అనుభవాలతో పరీక్షలకు సిద్ధమవ్వాల్సిన పద్ధతిని వివరించి, ఇష్టపడి చదివి ఎక్కువ స్థాయిలో పెద్దపల్లి యువత ఉద్యోగాలు సాధించి జిల్లాకు గుర్తింపు తేవాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని గ్రంథాలయాల్లో ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తేవాలని, సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ తదితరులున్నారు.

## ఆర్జీ3లోని పర్సనల్ అధికారి బదిలీ

**రామగిరి,ఫిబ్రవరి22,ప్రభాతవార్త**



మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని పర్సనల్ సీనియర్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ధాత్రకు నాగేశ్వర్ రావు బుధవారం బదిలీ అయ్యారు. వివరాల్లోక వేళ్ళితే ఆర్జీ3 ఏరియాలో పర్సనల్ విభాగంలో పని చేస్తున్న ధాత్రకు నాగేశ్వర్‌రావును కొత్తగూడెం కార్పొరేట్ రిక్రూరిమెంట్ సెల్ విభాగంకు, అదే విధంగా కెటికె 5ఇంక్లైన్‌లో పని చేస్తున్న ఎండి. మతీన్ హుస్సేన్‌ని ఆర్జీ3 ఏరియాలోని పర్సనల్ సీనియర్ అధికారిగా బదిలీ చేస్తూ కొత్తగూడెం నుంచి ఉత్తర్వులు బుధవారం వెలువడ్డాయి.

## దాసరి యువసేన ఆధ్వర్యంలో రక్తదానం

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కానంపల్లి గ్రామానికి చెందిన కలువల సతీష్ సికిల్ సెల్ ఎనిమియా వ్యాధితో బాధ పడుతూ చికిత్స పొందుతున్నాడు. చికిత్స నిమిత్తం అతనికి బి పాజిటివ్ రక్తం అవసరం కాగా, అతని బంధువులు దాసరి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డిని సంప్రదించగా, అప్పన్నపేట గ్రామానికి చెందిన ఆర్ఎంపి కొండేటి రాజయ్యతోపాటు రక్తదానం చేయించారు. రక్తదానం చేసిన కొండేటి రాజయ్యకు, వినోద్ రెడ్డికి పేషంట్ బంధువులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దాసరి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల రాజ్‌కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కాసిపాక వాసు, ఉపాధ్యక్షులు తాళ్ల కల్యాణ్, సహాయ కార్యదర్శి బొంకూరి అఖిల్, అల్లం వినోద్, బండ నరేష్ తదితరులున్నారు.

## కుక్కలు, కోతుల బెడద నుండి కాపాడాలి

### -- మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట పట్టణ, మండల ప్రజలను కుక్కల, కోతుల బెడద నుండి ప్రభుత్వం అధికారులు కాపాడాలని జమ్మికుంట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ కోరారు. జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో వీధి కుక్కల బెడద చాలా ఘోరంగా ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా చిన్న పిల్లలను ఒంటరిగా బయటికి పంపియ్యవద్దని వీధి కుక్కల గుంపులు, గుంపులుగా తిరుగుతున్నాయని తెలిపారు. అనేక మంది కుక్కల దాడిలో కోతుల దాడిలో గాయాల పాలయ్యారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దయ చేసి అధికారులు వెంటనే స్పందించి కుక్కలు, కోతుల బెదద నుండి ప్రజలను కాపాడాలని ఆమె కోరారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం, పుస్తె మట్టెల అందజేత

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



జూలపల్లి మండల కేంద్రానికి చెందిన సందుగుల భూపతి కుమార్తె సాయి ప్రియకు, సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఎండి.హాలీమాకు, కుడిది అనసూయ కూతురు వనితకు, గుగ్గిల్ల రజిత కూతురు కీర్తనల వివాహంకు కెసిఆర్ సేవా దళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి మండల జడ్పీటిసి బొద్దుల లక్ష్మణ్ ఆదేశాలతో కెసిఆర్ సేవా దళం జిల్లా అధ్యక్షులు దండె వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతళ్ల కాంతయ్య బుధవారం ఆర్థిక సహాయం చేశారు. అదేవిధంగా ముత్తారం గ్రామానికి చెందిన సూగూరు నాగయ్య కూతురు వికలాంగురాలు స్వప్న వివాహానికై పుస్తె, మట్టెలు, చీరను అందించారు. సహాయం చేసిన కెసిఆర్ సేవా దళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి మండల జడ్పీటిసి బొద్దుల లక్ష్మణ్ ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, మాజీ జడ్పీటిసి పాటకుల నర్సయ్య, పల్ల సురేష్, కోడూరి మహేష్, జిల్లా నాయకులు బింగి రాజు, అమరగాని శ్రీనివాస్ గౌడ్, జెట్టి సతీష్, రాయనవేని శ్రీనివాస్, హకీం, కమ్మం సతీష్ తదితరులున్నారు.

## ముత్తారం తహశీల్దార్‌కు ఎంపిటిసి వినతి

**ముత్తారం, ప్రభాతవార్త.**



ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్ గ్రామ ప్రజల అవ సరాల కోసం సమీపంలోని మానేరు నుంచి ఇసుకను తీసుకు నేందుకు అవకాశం కల్పించాలని తహ శీల్దార్ కె.వరంధన్‌కు ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. గ్రామ ప్రజల అవసరాల కోసం పక్కనే ఉన్న మానేరు నుంచి ఇసుక తీసుకునేందుకు అవకాశం కల్పించడం లేదని, ప్రస్తుతం సాండ్ ట్యాక్స్ కూడా నడవటం లేదు కాబట్టి ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని గ్రామంలో ఉన్న ట్రాక్టర్ల ద్వారా ప్రజల అవసరాల కోసం ఇసుకను తీసుకునేందుకు అనుమతులు ఇవ్వాలని ఈ వినతి ద్వారా తహశీల్దార్‌ను ఎంపిటిసి కోరారు.

## గ్రామాల్లో మౌళిక వసతుల కల్పన ధ్యేయంగా ముందుకు

### పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

**సుల్తానాబాద్, ప్రభాతవార్త :**

గ్రామాల్లో మౌళిక వసతుల కల్పన ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కందునూరిపల్లి గ్రామపంచాయితీలో నూతన గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి సీసీ రహదారి, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే దాసరి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో దాసరి మాట్లాడుతూ గత కాంగ్రెస్ పార్టీ హయాంలో గ్రామాలు వెలవెలబోయాయాని ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో



కళకళలాడుతున్నాయని అన్నారు. ప్రస్తుతం ఎంతోమందికి అన్నిరకాల పెన్షన్లు వస్తున్నాయని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ టీఆర్ఎస్ పార్టీకే మద్దతు తెలుపాలని ఆన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలాజీరావు, సర్పంచ్ పొన్నాల స్వరూపతిరుపతి, రైతుసమితి జిల్లా అధ్యక్షుడు అనంతరెడ్డి, మండల అధ్యక్షుడు పురం ప్రేమ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీని సంరక్షించడంలో అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం

**-కుర్చీలకే పరిమితమవుతున్న అటవీశాఖ అధికారులు**
**-అధికారుల నిర్లక్ష్యంతో ఎండిపోతున్న మొక్కలు**
**- అగ్నికి ఆహుతి అవుతున్నా అడవి**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:
భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పరితహారం కార్యక్రమం ప్రవేశ పెట్టింది. ఈకార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించడంలో అటవీ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాటిన మొక్కలకు నీరు, ట్రీ గార్డ్‌లు ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. వానాకాలం పోయేసరికి నాటిన మొక్కలు చనిపోగా వాటి స్థానంలో మళ్లీ మళ్లీ గుంతలు తవ్వడం చేపడుతున్నారు. నాటిన మొక్కలను రక్షించపోగా మళ్లీ మొక్కల నాటుట కోసం గుంతలు తవ్వకాలను చేపడుతున్న క్రమంలో స్థానిక ప్రజలు తప్పుపడుతూ ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని ధ్వజమెత్తారు. తాజాగా పులిమడుగు సెక్షన్, ఇంద్రవెల్లి రేంజ్ దస్నాపూర్‌బీట్, డొంగర్‌గావ్ సమీపంలో గల అటవీ పరిధిలో గత ఏడాది మొక్కలు నాటడం జరిగింది. కానీ వాటిని అటవీశాఖ అధికారులు రక్షించకపోవడంతో 100శాతం మొక్కలు చనిపోయాయి. హరితహారం పేరిట కోట్ల సొమ్ము అధికారుల జెబుల్లో వెళ్తున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంకోపక్క అగ్నికి ఆహుతి అవుతున్నా అడవిని ఫైర్ మిషన్‌తో ఆర్పేయాలన్న ధ్యాసే లేదు. అటవీశాఖ అధికారులంతా కుర్చీలకే





పరిమితమవుతున్నారని, స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అటవీ సంపాదను కాపాడాలని స్థానిక

# పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతాం

**- ఎమ్మెల్యే జోగురామన్న**

జైనథ్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో కంట గ్రామంలో పనులను ప్రారంభించగా.. కేంద్రం నిధులు ఇవ్వ నసప్పటికైని అవే పనులకు ఆదిలాబాద్ ఎంపీ కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించడం చర్చనీ యాంశంగా మారుతుంది. ఎవరు ప్రస్టేషన్‌లో అంటూ ఎమ్మెల్యే జోగురామన్న హితువు పలికారు. జైనథ్ పూసాయి గ్రామంలో మన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు అమలు చేస్తానన్న వాగ్దానాలను పక్కనపెట్టి తెలంగాణ నిధులతో ఆదిలాబాద్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతా ఉంటే ప్రస్టేసన్కు గురైన బీజేపీ నాయకులు నిధులు మావి అంటూ కొబ్బరికాయలు కొట్టడం హాస్యస్పదంగా ఉందన్నారు.ఇప్పటి వరకు ఆదిలాబాద్ ఎంపీ నిధులు జిల్లాకు కేటాయించడంలో జీరోగా మిగిలిందన్నారు. పార్టీలకు అతీతంగా తెలంగాణ నిధులతో అభివృద్ధి చేస్తా ఉంటే నిధులు మా కేంద్రాన్ని అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. బీజేపీ సర్పంచ్‌లో ఉన్న గ్రామాలలో ఎంపీ అభివృద్ధి కార్యక్రమాలు ఎందుకు ప్రారంభిస్త లేరు అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, జైనథ్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షులు లింగారెడ్డి, కామాయి సురేందర్‌రెడ్డి, జైనథ్ మండల యువ నాయకుడు ప్రశాంత్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రూ.10 కోట్ల 56లక్షలతో ఆస్పత్రి భవన నిర్మాణానికి శంకు స్థాపన

బోథ్, ప్రభాతవార్త:
పట్టణంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, జల వనరుల, నీటి పారుదల శాఖ చైర్మన్ సముద్రాల వేణుగోపాలచారి, ముధోల్, ఖానాపూర్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, రేఖాశ్యామ్ నాయక్, జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్‌లతో కలిసి రూ.10కోట్ల 56లక్షల నిధులతో ఆస్పత్రి భవన నిర్మాణానికి బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు శంకు స్థాపన చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి నాయకులు మాట్లాడారు. మంత్రి హరీశ్‌రావు కొన్ని ముఖ్యమైన పనుల వల్ల రాలేకపోయారని, అయినప్పటికీ బోథ్ నియోజక వర్గ సమస్యల సాధనకు మంత్రి సిద్ధంగా ఉన్నా రని, నియోజక వర్గ సమస్యలపై మంత్రిని కలుద్దామని, స్వచ్ఛందంగా ఇంత పెద్ద ఎత్తున నియోజక వర్గ నలుమూలల నుంచి విచ్చేసిన కేసీఆర్ అభిమానులకు పేరు పేరున అభినందనలు తెలుపుతూ ప్రజల ప్రేమ అభిమానాలు ఎల్ల వేళలా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జడ్పీ



చైర్మన్, ఎమ్మెల్యేలు, సర్పంచ్ గొర్ల సురేందర్‌యాదవ్, ఎంపీపీ తుల శ్రీనివాస్, జడ్పీటీసీ సంధ్యారాణి పాల్గొన్నారు.

# తరుణం బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

జైనథ్, ప్రభాతవార్త:



తరుణం బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో మంగ ళవారం ఎమ్మెల్యే జోగురామన్న బ్రిడ్జి వద్ద పరిస్థితులను పరిశీలించారు. గత నాలుగు రోజుల క్రితం బ్రిడ్జిపై పగుళ్ల తేలి ప్రమాదకరంగా మారడంతో వంతెన గుండా రాకపోకలను మూసివేశారు. పద్దెనిమిది నెలల కిందట జాతీయ రహదారి నిర్మాణం కోసం కేంద్రం స్వాధీనంలోకి వెళ్లిన బ్రిడ్జి ఇటీవల ప్రమాదకరంగా మారడంతో సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి పనుల తీరుపై సుదీర్ఘకంగా చర్చించారు. ముఖ్యంగా ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టవాల్సిన సత్వర చర్యలపై సమీక్ష జరిపి, ఆ దిశగా త్వరితగతిన పనులు జరపాలని ఆదేశిం చారు. బ్రిడ్జి పరిసరాలను పరిశీలించి, అధికారులతో విస్తృతంగా చర్చించారు. వంతెనను పూర్తి స్థాయిలో నిర్మించేందుకు ప్రస్తుతం పరిస్థితులు సైతం అనుకూలంగా ఉన్న నేపథ్యంలో ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అయితే ప్రజల రాకపోకలకు ప్రత్యామ్నాయ దారిని ఏర్పాటు చేయాలన్నారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, రైతు బంధు మండల అధ్యక్షులు లింగారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, తదితరులు ఉన్నారు. ఈమేరకు ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ గత 40 ఏళ్ల క్రితం తరోడ బ్రిడ్జి నిర్మాణం జరిగిందని, వంతెనకు మరమ్మతులు జరిగితే ఆ పనులను పూర్తి చేశామన్నారు. ఈవిషయంలో రాజకీయాలు చేయకుండా అభివృద్ధి పనులకు సహకరించాలని ప్రతిపక్ష నేతలకు హితవు పలికారు. ప్రజల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని భరోసా కల్పించారు.

# ఆదిలాబాద్ వార్త

## మూగ జీవులకు కూడా ప్రభుత్వం అండ

**- ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. బుధవారం మండలంలోని దేవాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలకు, మేకలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న నట్టల నివారణ మందులను గొర్రెలు, మేకలకు వేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమ కోసం ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తోందన్నారు. అనంతరం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కిషన్ మాట్లాడారు. జిల్లాలో 2.70లక్షల గొర్రెలు, మేకలకు ఈ నట్టల నివారణ మందులను తాపించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఫాతిమా అబ్దుల్లా, మండల పశువైద్యాధికారి డాక్టర్ దూద్‌రామ్ రాథోడ్, మత్స్య శాఖ అధ్యక్షులు సంతోష్, పెంపకందారులు, సిబ్బంది స్వామి, సౌమ్య, విజయ్, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

## ఏబీవీపీ నాయకుల ముందస్తు అరెస్ట్

బేల, ప్రభాతవార్త:



జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు జిల్లా పర్యటనను అడ్డుకుంటామని ఏబీవీపీ నాయకులు ప్రకటించిన నేపథ్యంలో బేల మండల కేంద్రంలో ఆ సంఘం నాయకులను ఏఎస్సై లింగారెడ్డి తెల్లవారు జామున బుధవారం ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా ఏబీవీపీ జిల్లా ఎస్ఎఫ్‌డీ కన్వీనర్ ఓం ప్రకాష్ మాట్లాడారు. జిల్లాలో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. పెండింగ్ ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. బోథ్ మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. అరెస్ట్ అయిన వారిలో సర్లవార్ అజయ్, రపెల్లివార్ కృష్ణ, బాలు, జతిన్, వైభవ్ తదితరులు ఉన్నారు. విద్యారంగ సమస్యలపై పోరాడుతున్న నాయకులను అరెస్ట్ చేయడాన్ని ఏబీవీపీ జిల్లా హాస్టల్ కన్వీనర్ మడవార్ హరీశ్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు.

## అంత్యక్రియలు అధికారికంగా నిర్వహించకుండా అవమానపర్చిన బీఆర్ఎస్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మూడు రోజుల క్రితం అనారోగ్య కారణాల వల్ల మరణించిన కంటోన్మెంట్ నియోజకవర్గ అధికార పార్టీ ఎమ్మెల్యే జి. సాయన్నను అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరపకుండా బీఆర్ఎస్ అవమానించారని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గడుగు మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గతంలో దుబ్బాక నియోజక వర్గ ఎమ్మెల్యే రామలింగారెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల నరసింహయ్య మరణించిప్పుడు, సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు మరణించినప్పుడు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిపారన్నారు. రాష్ట్ర ప్రజలకు సేవలందించిన సాయన్న మరణిస్తే అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించకపోవడాన్ని బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

# సర్కారు ఆసుపత్రిలో సకల సౌకర్యాలు

- ఎంతపెద్ద వైద్యమైనా ఉచితంగానే
- అందుబాటులోకి సిటీ స్కాన్ సేవలు
- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్మల్ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేవిధంగా అన్ని వసతులను సమకూర్చామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ,దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం నిర్మల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.1.5 కోట్లతో ఏర్పాటుచేసిన సిటీ స్కాన్ యంత్రాన్ని ప్రారంభించి సేవలను అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదరికం కారణంగా ఖరీదైన వైద్యానికి దూరమవుతున్నారని, అలాంటి వారి కష్టాలను తీర్చ డానికే నిర్మల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అన్ని సౌక ర్యాలను ఏర్పాటు చేయించామని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కాన్ ఏర్పాటుతో పేద ప్రజలకు ఆర్థికభారంతో పాటు దూరభారం తగ్గిందని తెలిపారు. నిర్మల్ జిల్లా ఆసుపత్రుల్లో పడకల సంఖ్య పెంచుకోవడం జరిగిందని, మాతా శిశు సంరక్షణ కోసం చేపట్టిన చర్యల వల్ల సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగిందని, సర్జరీలు, సిజేరియన్లు పూర్తిగా తగ్గించామని పేర్కొన్నారు. డయాగ్నోస్టిక్ సెంటర్ ద్వారా వివిధ వ్యాధుల నిర్ధారణ పరీక్షల సదుపాయాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని స్పష్టం చేశారు. రూ.42 కోట్లతో జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి



భవన సముదాయాన్ని నిర్మి స్తున్నామని, అదేవిధంగా వైద్య కళాశాల ఏర్పాటుకు రూ.166 కోట్లు మంజూరయ్యాయని చె ప్పారు. త్వరలోనే టెండర్లు పిలిచి, సీఎం కేసీఆర్ చేతుల మీదుగా వైద్య కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయ నున్నట్లు మంత్రి వెల్లడించారు. దీంతోపాటు రూ.30 కోట్లతో నిర్మించిన మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, నిర్మల్ మున్సిపాలిటి పరిధిలో 2 వేల డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మిస్తున్నామని వాటిలో 1200 ఇండ్ల నిర్మాణం పూర్తి కావచ్చిందని, వీటిని కూడా సీఎం చేతులమీదుగా ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మె ల్యే విఠల్‌రెడ్డి, రేఖానాయక్, టీఎస్ఐడిసి చైర్మెన్ వేణుగోపాలచారి, కలెక్టర్ వరుణ్‌రెడ్డి, జడ్పి చైర్‌పర్సన్ విజయలక్ష్మీరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బీజేపీ రావడం ఖాయం

- బిజెపి పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ రావడం ఖాయమని బిజెపి పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్ అన్నారు. సోన్ మండలంలోని పాక్‌పట్ల గ్రామంలో బుధవారం రోజు బీజేపీ నాయకులు కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజెపి ఎదుగుదలను చూసి సీఎం కేసీఆర్ భయపడిపోయి రాష్ట్రంలో సింగిల్‌గా బిజెపిని ఎదుర్కోలేమని తెలిసి కాంగ్రెస్ కమ్యూనిస్టులు ఎంఐఎంతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుని బిజెపిని అధికారంలోకి రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దళితులకు కేంద్ర ప్రభుత్వంలో 12 మందికి మంత్రి వర్గంలో చోటు కల్పించడం జరిగిందని, దళిత, గిరిజ రాష్ట్రపతిలను చేసిన ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దళితులను అగౌరవపర్చిన తెరాసా బారస పార్టీ తెలంగాణలో దళిత ముఖ్యమంత్రి కాదు కదా కనీసం అధికార పార్టీకి చెందిన 30 ఏళ్ల ఎమ్మెల్యే సాయన్నకు అధికారికంగా అంత్యక్రియలు జరుపలేదన్నారు. తెరాసా పార్టీకి దళితులపై ఎలాంటి చిత్తశుద్ది లేదన్నారు. కేంద్రం నుంచి గ్రామాలకు అనేక నిధులు వెచ్చిస్తే కేంద్రం పైసా ఇవ్వలేదని టీఆర్ఎస్ నాయకులు బద్నామ్ చేస్తు ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. రైతులకు అండగా ఉంటున్న ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం అని అన్నారు. రైతులు, యువకులు తెరాసా పార్టీకి తగిన బుద్దిచెప్పి బీజేపీని అధికారంలోకి రావడానికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, మండల ఇంచార్జి మిట్టపల్లి రాజేందర్,



దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్, మండల అధ్యక్షులు మ్యాకల ప్రేమ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మేకల అశోక్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు సుంకరి ముత్యం, నాయకులు ఎలాల ముత్యం, ముత్యంరెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

# గోపాల్‌పేట్ తండాలో ఈగల బెడద

- అనారోగ్యంపాలవుతున్న తండావాసులు



సారంగాపూర్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని గోపాల్‌పేట్ తండా, సోనాపూర్ తండా, రాజేశ్వర్ తండాలలో ఈగల బెడద విపరీతంగా పెరిగి పోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక కిలో మీటర్ సమీపంలో కోళ్లఫారం కేంద్రం నిర్వహిస్తున్నారని, కోళ్ల చని పోవడం వల్ల దుర్వాసన, ఈగ లు గ్రామంలోకి చొరబడి పిల్ల లపైన, భోజనంపైన వాలు తున్నాయని, దీనివల్ల గ్రామ ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గుర వుతున్నామని తమకు తక్షణమే ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవచూపి ఈగల బెడద నుంచి కాపాడాలని తండావాసులు కోరుతున్నారు.

## ఘనంగా మలక్‌చించోలిలో మల్లన్న జాతర

సారంగాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా సారం గాపూర్ మండలం మలక్ చించోలి గ్రామం లో మల్లన్న జాతరను గ్రామ స్థులు ఘనంగా నిర్వ హించారు. బుధ వారం రోజు భక్తులు ఈ జాత రలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన భక్తు లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మల్లన్న యూత్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ది కమిటీ, నాయకులు, మల్లన్న యూత్ సభ్యులు కాల్వ నరేష్, ఎనికె కైసరి, చింటూ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ ఎంఎల్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పెంబి, ప్రభాతవార్త :

పెంబి మండలంలోని మందపెల్లి, లక్ష్మీపూర్ గ్రామాలలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ప్రజాపంథా పార్టీ జెండాలను పెంబి మండలం నాయకుడు కొండ్ల నర్సయ్య నాయకత్వంలో మండలంలోని మందపల్లి లక్ష్మీపూర్ గ్రామాలలో ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన నాయకులు నైతం సురేందర్, తిరుపతి, ప్రజలు పాల్గొన్నారు.

నిర్మల్ వార్త



## ఉరివేసుకుని యువకుడి ఆత్మహత్య

ముధోల్, ప్రభాతవార్త :



తానూర్ మండలం మహాలింగి గ్రామానికి చెందిన గజానంద్(25) అనే యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండ లంలోని మహాలింగి గ్రామంలో తన అక్క వద్ద నివసిస్తున్న యువకుడు దివిసి గ్రామానికి వెళ్లివస్తానని చెప్పి రాత్రి వరకు రాలేదు. బుధవారం ఉదయం గ్రామ శివారులోని గుట్టపై ఒక చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసు కున్నట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

## మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేత

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈనెల 24వ తేదిన నిర్వహించనున్న బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ జయంతి వేడుకలకు హాజరుకావాలని బంజారా సేవా సమితి సభ్యులు రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి ఆహ్వా నించారు. బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యా లయంలో మంత్రిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ వేణుగోపాలచారి, ఎమ్మెల్యేలు విఠల్‌రెడ్డి, రేఖానాయక్, మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, బంజారా సేవాసమితి సభ్యులు తుకారాం, రాందాస్, గణేష్, రవీందర్, సంతోష్ తదితరులు ఉన్నారు.

## ధాన్యం అమ్ముకోవడానికి రైతుల పాట్లు

ముధోల్, ప్రభాతవార్త :



ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు అన్న దాతలు పడరాని పాట్లు పడు తున్నారు. బుధవారం ఉదయం 8.30 గంటలకు ముధోల్ పీఎసీఎస్ కార్యాలయంలో శెనగ పంట టోకెన్లు పంపిణీ చేస్తామని అధికారులు ప్రకటించడంతో పంట ను విక్రయించాలన్న తపనతో ముందు వరుసలో ఉండేందుకు మంగళవారం అర్ధరాత్రి నుంచి ఆయా గ్రామాల రైతులు అక్కడికి తరలివచ్చారు. తమ పాదరక్షలు వరుసలో ఉంచి రాత్రంతా అక్కడే నిద్రించారు. మరొక శెనగ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక సహకార సంఘం ద్వారా క్వింటాల్‌కు రూ.5333 ధర నిర్ణయించారు. పంటను విక్రయించి తమ అవసరాలను తీర్చుకోవాలని అధికారుల కోసం ఎదురుచూశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



దిలావర్‌పూర్ మండలంలోని న్యూలోలం గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనం, తుఫాన్‌ఫోర్స్ ఢీకొని యువకుడు మృతి చెం దాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లోకేశ్వరం మండలం మన్మ ద్ గ్రామానికి చెందిన సాయి(20) అనే యువకుడు టీఎస్18 జి 7628 ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వెళ్తున్నాడు. భైంసా వైపునుంచి నిర్మల్ వస్తున్న ఏపి 01 ఏఈ 2588 నంబర్ గల తుఫాన్ ఫోర్స్ వాహనం న్యూలోలం గ్రామ సమీపంలో బస్సును ఓవర్‌టేక్ చేసే క్రమంలో ద్విచక్ర వాహనాన్ని వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాయి అక్కడికక్కడే మృతిచెందాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

# కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

మంచిర్యాల, ప్రభాతవార్త

మంచిర్యాల మున్సిపాలిటీలోని 4వ వార్డు, 18వ వార్డులో బుధవారం తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమంలో ఏవిధంగా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. నిర్వహించిన వారికి చికిత్సలు ఏవిధంగా అందుతున్నాయి, ఆపరేషన్లు అవసరమైన వారు ఎంతమంది ఉన్నారో డాక్టర్లును అడిగి తెలుసుకున్నారు. అవసరమైన



వారికి కంటి అద్దాలు పంపిణీ ఎలా జరుగుతుందో, కంటిచూపును యంత్రాల ద్వారా ఎలా నిర్ధారిస్తున్నారు. ఆయా విషయాలపై కంటి వెలుగు శిబిరం నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంసి చైర్మన్ పల్లె భూమేష్, సీనియర్ నాయకులు కాజామియా, 4వ వార్డు కౌన్సిలర్ మోతె సుజాత, 18వ వార్డు కౌన్సిలర్ హఫీజా బేగం, తాజుద్దీన, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



బుధవారం రోజున నూతనంగా నియమితులైన కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం, శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడమైనది. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు, ఇండ్ల స్థలాలను కేటాయించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్(టీడబ్ల్యూజెఎఫ్) మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తొట్ల మల్లేష్, గోపతి సత్తయ్యలు మాట్లాడుతూ జిల్లాలో చాలామంది జర్నలిస్టులు పేదరికంలో సొంత ఇళ్లు లేక అద్దె ఇళ్లలో ఉంటూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లాలో గత 15 సంవత్సరాలుగా ఇళ్ల స్థలాలు మంజూరు చేయలేదని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న జర్నలిస్టులు ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వం నుండి ఇల్లు, ఇళ్ల స్థలాలు పొందేందుకు ఎదురు చూస్తున్నారు. చిన్న పత్రికలకు అక్రిడిటేషన్ కార్డులు, అడ్వర్టైజ్‌మెంట్స్ పెంచాలన్నారు. జర్నలిస్టులకు రైల్వే రాయితీ కల్పించాలన్నారు. జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు సైతం ఆర్టీసీ బస్ రాయితీ వర్తింపజేయాలని, అదే విధంగా జర్నలిస్టులకు టోల్ గేట్ ఫీజు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. జర్నలిస్టులందరికి "జర్నలిస్టుబంధు" పథకం ప్రవేశపెట్టి ఆదుకోవాలని కోరారు. అదే విధంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఇతర సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కౌన్సిల్ సభ్యుడు కామెర వెంకటస్వామి, సభ్యులు సంతోష్, రాజబాబు, గొర్రె లక్ష్మణ్, స్థానిక పాత్రికేయులు పాల్గొన్నారు.

## గంజాయిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

**-218 గ్రాముల గంజాయి, ఒక సెల్ ఫోన్ స్వాధీనం**

జన్నారం, ప్రభాతవార్త



టాస్క్ ఫోర్స్ పోలీసులు 218 గ్రాముల గంజాయిని పట్టుకున్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయిని అమ్ముతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం రోజు రామగుండం సిపి టాస్క్ ఫోర్స్ సిఐ అశోక్, ఎస్ఐ మధుసూదన్‌లు సిబ్బందితో కలిసి పోనకల్ గ్రామ సమీపంలో అనుమానస్పధంగా తిరుగుతున్న వ్యక్తిని పట్టుకొని తనిఖీ చేయగా అతని వద్ద 218 గ్రాముల గంజాయి దొరికినట్లు సిఐ అశోక్ తెలిపారు. నిందితుడు పోనకల్ గ్రామానికి చెందిన నెతుల నాగరాజుగా గుర్తించినట్లు అతనిని విచారించగా లతోర్ గ్రామానికి చెందిన పటేల్ అనే వ్యక్తి దగ్గర గంజాయిని తక్కువ ధరకు తీసుకువచ్చి మండలంలోని చుట్టు పక్క గ్రామాలలో ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు తెలిపాడని పోలిసులు తెలిపారు. నిందితుని అదుపులోకి తీసుకోని అతని వద్దవున్న గంజాయితో పాటు ఒక సెల్ ఫోన్ స్వాధినం చేసుకొని తదుపరి విచారణకై జన్నారం పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్ఐ తానాజీ నాయక్, సిబ్బంది జె.రాజు, శ్రీనివాస్, శ్రీధర్‌లు పాల్గొన్నారు.

## రైతుల అక్రమ నిర్బంధాన్ని ఖండిస్తున్నాం..

**సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

మంగళవారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు రైతులను పిలిచి మిమ్మల్ని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావును కలిపిస్తానని చెప్పి బుధవారం ఉదయం నుంచి రైతులను ఎక్కడికక్కడే గృహ నిర్బంధం చేయించారని, దీనిని ఖండిస్తున్నామని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ అన్నారు. రైతులను బేషరతుగా విడుదల చేసి మంత్రి హరీశ్‌రావును కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పోలీసు స్టేషన్‌లో వేసిన రైతులను విడుదల చేయాలని రోడ్డుపై రైతులు రాస్తారోకో చేశారు.

## పొన్నారం గ్రామంలో కాలువల నిర్మాణం

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి మండలం పొన్నారం గ్రామంలో మూడు లక్షల రూపాయలతో కాలువల నిర్మా ణం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీపీ మంగ గౌడ్, జెడ్పీటీసీ వేల్పుల రవి, ఎంపీటీసీ సూరమ్మ, సర్పంచ్ సంకె లక్ష్మీ, నాయకులు శ్రీనివాస్ గౌడ్, చిన్నయ్య, వార్డు మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు ప్రారంభించిన సర్పంచ్ డాంక లక్ష్మణ్

దండేపల్లి, ప్రభాతవార్త



దండేపల్లి మండలంలోని మ్యాదరి పేట రైతు వేదికలో బుధవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని డాంక లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఏది కావాలో సీఎం కేసీఆర్‌కు తెలుసు అని కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి కంటి వెలుగు కార్యక్రమం ఒక వరం అన్నారు. అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలను కూడా ప్రభుత్వమే అందజేస్తుందన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసిఆర్ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, ఎంపీటీసీ కొంగల నవీన్, ఎంపీ ఓవి సత్యనారాయణ, డాక్టర్ వంశీకృష్ణ, పిఎస్‌సి మెడికల్ ఆఫీసర్ క్రాంతికుమార్, అశోక్ నాయక్ సిసి. పిఎంఓఏ బి. నితీష్, డిఈఓ ప్రశాంత్, మిల్కురి భీమన్న, మదం శెట్టి మల్లిఖార్జున్, పిట్టల అశోక్, గందె రమేషన, చొప్పదండి రమేషన, కరోబరి సత్యం, అంగన్వాడి టీచర్ బొడ్డు పుష్పలత, ఏఎన్‌ఎం అరుణకుమారి, ఆశా వర్కర్ పంచపూల, సిఏలు తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త



## పారిశుద్ధ్యమా అది ఎక్కడ?

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి పట్టణంలోని కార్మికులు నివసించే సింగరేణి క్వార్టర్సులలో అపరిశుభ్రత రాజ్యమేలుతుంది పట్టించుకునే నాధుడు లేక ఎవరికి చెప్పాలో తెలియక కార్మికులు దిక్కుతోని పరిస్థితిలో ఉన్నారు. కార్మిక వాడల్లో మురికి కాలువలను శుభ్రం చేయడం చెత్త ఎత్తకపోవడం డ్రైనేజీ సమస్య వంటి సమస్యలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వాటర్ తాగునీరు పైపుల్లో కలవడం, ఇళ్లలోకి ప్రవేశించడం సర్వసాధారణంగా మారింది. అంతే కాకుండా వాడల్లో పందుల బెడద, కుక్కల బెడద సర్వసాధారణం, మురికి కాలువలు శుభ్రం చేయకపోవడం వలన దోమలు విపరీతంగా అభివృద్ధి చెంది అనేక రోగాల బారిన పడుతున్నామని కార్మికులు అంటున్నారు. వెంటనే కార్మిక వాడలను శుభ్రపరిచి కార్మికులను రోగాల బారిన పడకుండా చూడాలని కార్మికులు కోరుచున్నారు.

## గొర్రెలకు ఈ నెల 28వ తేదీ వరకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమం

**-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

నస్పూర్, ప్రభాతవార్త



గొర్రెల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ఉచిత నట్టల నివారణ కార్యక్రమం ఈ నెల 28వ తేది వరకు కొనసాగుతుందని, పెంపకందారులు తమ గొర్రెలకు నట్టల నివారణ మందు త్రాగించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ మండలం సీతారాంపల్లి 20వ వార్డులో జిల్లా పశువైద్య, పశు సంవర్ధకశాఖ అధికారి వై.రమేష్‌తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీ వరకు పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో 27బృందాల ద్వారా గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, గొర్రెల పెంపంకందారులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గొర్రెల పంపిణీ పథకంతో పెంపకందారులు ఆర్థికాభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. అన్ని మండలాలలోని పశు వైద్యులు, సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో కార్యక్రమం విజయవంతం చేసే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డా॥ఈ. శంకర్, పశు వైద్యులు శంకర్ లింగం, భూమయ్య, విజయభారతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల అరెస్ట్

నేరడిగొండ, ప్రభాతవార్త:



మంత్రి హరీశ్‌రావు బుధవారం ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్ మండల కేంద్రంలో పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను నేరడిగొండ పోలీసులు బుధవారం ఉదయం ముందస్తుగా అరెస్ట్ చేశారు. నేరడిగొండ మండల అధ్యక్షుడు ఆడే వసంత్‌రావురావు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేసి ప్రభుత్వ కార్యక్రమాలు చేసుకునే దుస్థితికి మంత్రులు రావడం అంటే ఈ ప్రభుత్వానికి ఎంత భయం ఉందో అర్థమవుతుందోని అన్నారు. పోలీసులతో రాజ్యమేలుతున్న కేసీఆర్ ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. ఆరెస్ట్ చేసిన వారిలో జిల్లా నాయకులు ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, బోథ్ నియోజక వర్గ అధికార ప్రతినిధి ఎండి సద్దాం ఉన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఆర్డీవోకు వినతి

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే(ఐజేయూ) కాగజ్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో ఆర్డీవో రాజేశ్వర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తిరు మలచారి మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరిం చాలన్నారు. దీర్ఘకాలికంగా సమస్యలున్నట్లు వీటిని పరిష్కరించే దిశగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ)జిల్లాశాఖ ఇచ్చిన పిలుపు మేరకు జర్న లిస్టులు పోరాటబాట కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జర్నలిస్టు బంధు వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఉపాధ్యాక్షుడు అబ్దుల్ జమిల్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, డబుల్‌బెడ్‌రూం సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న 3 లక్షల ఆర్థిక సహాయంలో జర్నలిస్టులకు ప్రధా న్యత కల్పించాలన్నారు. ప్రతీ మండల కేంద్రంలో జర్నలిస్టు భవనం మంజూరు చేయాలని, హెల్త్ కార్డులు,బస్‌పాస్‌ల, టోల్‌గేట్, రైల్వే పాసుల సమస్యలు పరిష్కరించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) సంఘం నాయకులు సురేష్, జమిల్, మెరాజ్, గంధం శ్రీనివాస్, రతన్, రవి, గోపి,యూసుఫ్,సమీర్,మహేష్, షఫి ఉల్లా, విరేశం, ఫారూక్, నౌషాద్,అబ్దుల్ సమీర్, అమూల్ గౌడ్, హరి,నవీన్‌గౌడ్, ఖిజర్, అతిఉల్ రెహమాన్, నవాజీస్ అలీ, అహ్మద్ అమీన్, సిర్పూర్, కౌటాల, చింతలమానేపల్లి,పెంచికల్‌పేట్ జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని మహాత్మా జ్యోతిబాపులే గురుకులాల ఆర్‌సీఓ గోపినాథ్ సూచించారు. బుధవారం మండలంలోని బాబాపూర్ బీసి గురుకుల పాఠశాల వార్షికోత్సవం కార్యక్రమంలో ఎంఈఓ మణుకుమార్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని విద్యలో ముందుకు సాగాలన్నారు. ఎంచుకున్న మార్గల కోసం శ్రమించాల్సిన అవసరం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటా పాటలతో ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. విద్యార్థులు చేసిన నృత్యాఉలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కన్వీనర్ వెంకటప్రసాద్, ప్రిన్సిపల్ సృజన్ దేవి, మైనార్టీ గురుకుల ప్రిన్సిపల్ పుష్పలత, గురుకుల పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న చిలుసాని రాజుకు కాకతీయ విశ్వవిద్యాలయం ఇటీవల డాక్టరేట్ ప్రధానం చేసినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.లక్ష్మినరసింహం తెలిపారు. చేనేత రంగంపై ప్రపంచీకరణ ప్రభావం అనే అంశంపై ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ తుమ్మల పాపిరెడ్డి పర్యవేక్షణలో పీహెచ్‌డి పూర్తి చేసినందుకు కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య మల్లారెడ్డి ఇటీవల డాక్టరేట్‌ను ప్రకటించారు. ఈ సందర్భంగా బుధవారం డాక్టర్ చిలుసాని రాజును కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

## చింతగూడ కోయవాగు గ్రామాల్లో ఉచిత నట్టల నివారణ మందుల పంపిణి

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ కోయవాగు గ్రామాల్లో పశు సంవర్థక శాఖ ఆద్వర్యంలో పశువులకు ఉచిత నట్టణ నివారణ మందు పంపిణి కార్యక్రమం నిర్వహించినట్లు కాగజ్‌నగర్ మండల పశువైద్యాధికారి డాక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూగ జీవాల సంరక్షణకు ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోందని, ప్రతీ సంవత్సరం వేసవిలో మూగ జీవాలకు వ్యాధులు సోకే అవకాశం ఉన్నందున పశు సంవర్థకశాఖ ఆద్వర్యంలో నట్టల నివారణ మందు పంపిణి కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం చింతగూడ కోయవాగు గ్రామాల్లో 1254 గొర్రెలకు,523 మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందు పంపిణి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కోయవాగు ఉప సర్పంచ్ ఆదె రాజు, చింతగూడ మాజీ ఎంపిటిసి నికూరె నాగేందర్, రైతులు దుంద్ర వెంకటేష్,బూరం రాజు,సంపత్,రువన్స్, వీఏలు రాజ్‌కుమార్, శైలేందర్, జిఎం రమేష్‌బాబు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## జిపి భవనం నిర్మించాలని వార్డు సభ్యుల వినతి

బెజ్జూర్,ప్రభాతవార్త :

బెజ్జూర్ మండలంలోని పెద్ద సిద్ధాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల చిన్న సిద్ధాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మించాలని కోరుతూ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తహసీల్దార్ శ్రీపాల్, ఎంపీడీఓ మాధవికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జనాభా అధికంగా ఉన్న చిన్న సిద్ధాపూర్‌లోనే జీపి భవనం నిర్మించాలని లేనట్లయితే తాము మూకుమ్మడిగా రాజీనామాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సర్పంచ్ రవి జిపి భవన నిర్మాణం వార్డు సభ్యులకు తెలియకుండా ఎలాంటి తీర్మాణం లేకుండానే జనాభా తక్కువ గల పెద్ద సిద్ధాపూర్‌లో చేపట్టడానికి ప్రయత్నిస్తున్నారని వారు అధికారులకు తెలిపారు. చిన్న సిద్ధాపూర్‌లో ప్రభుత్వ స్థలం లేనందున ఐదు గుంటల ప్రభుత్వ స్థలం కేటాయించాలన్నారు.వినతిపత్రం అందించిన వారిలో ఉప సర్పంచ్ టాకిరే శ్రీనివాస్, వార్డు సభ్యులు నికూరె కోటేష్, నికూరి సుజాత, సెండె మహేష్, రమేష్ పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



జర్నలిస్టుల సమస్య లు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్న లిస్టు సంఘం టీయూ డబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ ప్రశ్నించారు. బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట టీయూడబ్ల్యూజే(ఐజేయూ) ఆధ్వర్యంలో జర్నలిస్టులు ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం డీఏఓ లింగమూర్తికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసిఆర్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేసి ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ప్రకటించిన మూడు లక్షల రూపాయల పథకంలో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ)జిల్లా కోశాధికారి అడప సతీష్, జిల్లా అక్రిడిటేషన్ కమిటి మెంబర్ ప్రకాష్‌గౌడ్, టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా ఉపాధ్యాక్షుడు కృష్ణం రాజు, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బిక్కాజి, రమేష్, టీయూడబ్ల్యూజే(ఐజేయూ)జాయింట్ సెక్రటరి విజయ్‌కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యాక్షుడు రాజేంద్ర ప్రసాద్, టీయూ డబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా కార్యవర్గ సబ్యులు వారణాసి శ్రీనివాస్, సయ్యద్ సోజర్, సంఘం నాయకులు, జర్నలిస్టులు మేకల శ్రీనివాస్, సురేష్‌చారి, శ్రీధర్, ఐల్లయ్య, రాజ్‌కుమార్, రమేష్, భాస్కర్ చారి, రాజుపాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## ప్రారంభమైన కాగజ్‌నగర్ ప్రధాన రోడ్ల పనులు

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :



గత కొద్ది రోజులుగా కాగజ్‌నగర్ పట్టణ ప్రజలు దుమ్మ, దూళితో పడిన కష్టాలు తీరనున్నాయి. పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా నుండి సంజీవయ్య కాలనీ వరకు గతంలో మంజూరైన రోడ్డు పనులు బుధవారం ప్రారంభించారు. పనులను మున్సిపల్ కమీషనర్ అంజయ్య, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం ఎమ్మెల్యే కోనేరు కోనప్పచే రోడ్డు పనులు ప్రారంభమైనప్పటికి పలుచోట్ల మిషన్ భగీరథ పనులు నడుస్తున్న నేపథ్యంలో రోడ్డు పనులు ఆలస్యం అయిందని త్వరలోనే పనులను ప్రజలకు ఇభంది కల్గకుండా పూర్తిచేస్తామని ఈ సందర్భంగా అన్నారు. పనులు ప్రారంభం కావడంతో పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. రోడ్డు పనులు పూర్తి అయిన తర్వాత పేపర్ మిల్లులోకి వెళ్లి అధిక లోడుతో వెళ్లే వాహనాలను వేరే దారి మళ్లించే విధంగా అధికారులు చేస్తే ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉంటుంది వాపోయారు. ఈ కార్యక్రమంలో బంగారు శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ సీఐగా బుద్దేస్వామి బాధ్యతల స్వీకరణ

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ టౌన్ సీఐగా బుద్దేస్వామి బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఇటీవల టౌన్ సీఐగా విధులు నిర్వహించిన కంప రవీందర్ బదిలీపై వెళ్లడంతో అతని స్థానంలో బుద్దేస్వామి బాధ్యతలు స్వీకరించారు. కౌటాల సీఐగా గత సంవత్సరాల పాటు సేవలు అందించి కాగజ్‌నగర్ టౌన్ సీఐగా చార్జ్ తీసుకున్న నేపథ్యంలో పట్టణంలో శాంతి భద్రతలను కాపాడేందుకు కృషిచేస్తాని, ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని వాటిని తప్పక పరిష్కరిస్తానని ఈ సందర్భంగా అన్నారు.

## సంపూర్ణ అంధత్వ నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



సంపూర్ణ అంధత్వ నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ మల్లికార్జున్ జడ్పీటిసిల ఫొరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అంకుసాపూర్ రవిచంద్ర కాలనీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రెండో విడత కంటి వెలుగును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సంపూర్ణ అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం వృద్ధులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సురేష్, మురళీకృష్ణ, మైనార్టీ నాయకులు నిసార్, వినేష్, గ్రామ సెక్రటరి సుమలత, కోఆర్డినేటర్ ఉత్తమ్, ఎంఎల్‌హెచ్‌పి విజయ్, మధు, పరశురామ్, ఏఎన్‌ఎంలు,సౌజన్య,బిందు ఆశ వర్కర్లు జమున,అమరావని పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరై ఎమ్మెల్యే

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని మత్తడిగూడ గ్రామంలో సిడాం శంబు సోదరుడి కుమారుడి వివాహానికి ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీర రేఖ శ్యాం నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం పట్టణంలో జరిగిన ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎమ్మెల్యే వెంట ఉట్నూర్ ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు, పలువురు నాయకులు ఉన్నారు.

# ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ వెంటనే తెరిపించాలి

- ఫ్యాక్టరీ గేటుకు ఉరి తాడు సిద్ధం

- బిఆర్ఎస్, బిజెపిలవి మాయమాటలే - జువ్వాడి బ్రదర్స్



**మల్లాపూర్ - ప్రభాతవార్త :** మండలంలోని ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ మూసివేసి నేటికి ఎనిమిది సంవత్సరాల రెండు నెలలు గడిచిన తరుణంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, టిపిసిసి నేత జువ్వాడి కృష్ణారావుల ఆధ్వర్యంలో రైతుల పక్షాన షుగర్ ఫ్యాక్టరీ వెంటనే తెరిపించాలని నిరసనలు తెలుపుతూ చిట్టాపూర్ గ్రామం నుంచి ముత్యంపేట ఫ్యాక్టరీ వరకు బుధవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ మేరకు నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ బంగారు తెలంగాణ అంటే వ్యవసాయాధారిత పరిశ్రమలైన చక్కెర ఫ్యాక్టరీ మూసి వేయడమా? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతులకు అన్ని విధాలుగా ఇబ్బంది పెట్టడం బాధకరమని తెలిపారు. నడుస్తున్న ఫ్యాక్టరీని మూసివేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. గత ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు షుగర్ ఫ్యాక్టరీని ఖచ్చితంగా తెరిపిస్తానని హామీ ఇచ్చి ఒక వేళ తెరిపించకుంటే ఇదే ఫ్యాక్టరీ గేటుకు ఉరి వేసుకుంటానని హామీ ఇచ్చి గెలిచిన తర్వాత షుగర్ ఫ్యాక్టరీ గురించి ఒక్క మాట కూడా మాట్లాడటం లేదన్నారు. ఇప్పటి వరకు చెరుకు రైతులు, ఫ్యాక్టరీ కార్మికుల బాగు కోసం ఇసుమంతైన కృషి చేసిన ధాఖలు లేవని మండిపడ్డారు. గతంలో ఇక్కడి నుంచి ఎంపిగా ప్రాతినిధ్యం వహించిన కల్వకుంట్ల కవిత షుగర్ ఫ్యాక్టరీని వంద రోజుల్లో తెరిపిస్తానని మాట ఇచ్చి తప్పితే ఇక్కడి రైతులు కవితకు తగిన బుద్ధి చెప్పారాని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేని చెరుకు రైతులు



సమాధి చేయడం తథ్యమని తెలిపారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ చెరుకు రైతుల ఉసురు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగులుతుందని గత ఎన్నికల సమయంలో ప్రస్తుత నిజామాబాద్ ఎంపి అర్వింద్ ఫ్యాక్టరిని కొనుగోలు చేసి నడిపిస్తానని బాండ్ పేపర్ మీద రాసిచ్చి కల్లబొల్లి మాటలు చెప్పి రైతులను మోసం చేసి గెలిచారాన్నారు. రైతుల భయంతో బాండ్ పేపర్ అరవింద్ ఇప్పుడేమో అదనపు భద్రతతో వీధుల్లో, పార్లమెంట్‌లో తిరిగే దుస్థితి వచ్చిందన్నారు. భవిష్యత్‌లో రైతులకు న్యాయం చేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీనేనని తెలిపారు. రాహుల్‌గాంధీ వరంగల్ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ ఆధికారంలోకి వస్తే మూసివేసిన షుగర్ ఫ్యాక్టరిని తెరిపిస్తానని తెలిపిన విషయాన్ని మీ అందరికి మరోసారి గుర్తు చేస్తున్నానని తెలిపారు. ఇప్పటి నుండి ప్రతినెల 22వతేదిన ఆక్టోబర్ వరకు ఒక్కో గ్రామం నుంచి షుగర్ ఫ్యాక్టరీవరకు పాదయాత్ర చేస్తానని రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ తరుపున రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా చేస్తామని తెలిపారు. అనంతరం సిఎం కెసిఆర్, నిజామాబాద్ ఎంపి అర్వింద్, ఎమ్మెల్యే దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుంద్రశ్రీనివాస్‌రెడ్డి, చిట్టాపూర్ సర్పంచ్ సాయి, కాంగ్రెస్ నాయకులు రాజిరెడ్డి, కంది బుచ్చిరెడ్డి, ప్రణయ్‌గౌడ్, యాల శేఖర్‌రెడ్డి, చెరుకు సంఘం మాజీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, యల్లా శ్రీనివాస్, భూమక్క, గడ్డం లింగారెడ్డి, అచ్చ రాజేశం, అరుణ్‌రెడ్డి, మగ్గని నరేష్, వెంకట్‌రెడ్డి, వాకిటి భూమరెడ్డి, తిరుమల గంగాధర్, కాంత రాజం, అంజిరెడ్డి, గైడ శ్రీకాంత్, లింగారెడ్డి, బెజ్జారపు శ్రీనివాస్, సత్యనారాయణ, మహిపాల్‌రెడ్డి, శేఖర్, జెట్టి లక్ష్మణ్, లక్కిడి నర్సక్క పాల్గొన్నారు.

# ప్రజలకు సేవచేసేది బిజెపి పార్టీ కార్యకర్తలే

- కల్వకుంట్ల కుటుంబాన్ని గద్దె దించాలి - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** నిస్వార్థంగా ప్రజలకు సేవచేస్తున్నది, సిద్ధంతాతో కొనసాగుతున్న బిజెపి పార్టీ కార్యకర్తలేనని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మానకొండూరు నియోజకవర్గ పాలక్ ఎర్రం మహేష్ పేర్కొన్నారు. ప్రజా గోస - బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా శక్తి కేంద్రాల పరిధిలో జరుగుతున్నటువంటి స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ను బుధవారం మండలంలోని మల్లాపూర్, నల్లగొండ గ్రామాల్లోని శక్తి కేంద్రాల్లో మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ..... గ్రామాల్లోని ప్రజలు ఎన్నో రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. ఆయుష్మాన్ భారత్ కార్డు రాకుండా చేస్తున్నారని అన్నారు. బెల్టు షాపులు పెట్టి తాగుబోతులుగా మార్చుతున్నారని, రైతుబంధుతో రైతులకు ప్రయోజనం ఉండడం లేదని ఆరోపించారు. పెన్షన్లు సరైన సమయానికి రావడం లేదని అన్నారు. పాలకుల నిర్లక్ష్యంతో ప్రజలు సతమవుతున్నారని అన్నారు. ప్రయోజనం లేని పథకాలతో రాష్ట్రం అప్పుల పాలు అయిందని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేస్తున్న పాదయాత్రతో గ్రామాల్లోని ప్రజలు వారి సమస్యలను ఏకరువు పెట్టుతున్నారని అన్నారు. ప్రతి గ్రామాల్లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు నిర్వహించి ప్రజలకు మద్దతు ఉండాలని పార్టీ సూచించిందని తెలిపారు. రాబోయే రోజుల్లో బిజెపిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జీల అధ్యక్షులు ఎర్రోజు లక్ష్మణ్, ఒడ్నాల రవీందర్, మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, తిరుపతి రెడ్డి, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బోనాల మోహన్, జిల్లా ఈసి మెంబర్ బూట్ల శ్రీనివాస్, ఓబిసి మోర్చా జిల్లా ఈసి మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు మార్క హరికృష్ణ గౌడ్, రాజు యాదవ్, తిరుపతి, మహిళా మోర్చా అధ్యక్షురాలు వరలక్ష్మి, సంపత్, బూత్ కమిటి అధ్యక్షులు పాశం వెంకటయ్య, రమేష్, ప్రశాంత్, మారుతి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సభ్యుల యూనిట్లకు వ్యాపార లావాదేవీల నిర్వహణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** హైదరాబాద్‌కి చెందిన స్టేట్ టి-లైఫ్ ఆర్గనైజేషన్ సంస్థ బుధవారం మహిళ ఎంటర్ప్రెన్యూర్ ప్రతినిధులు మండల సెర్ప్ కార్యాలయంలో సెర్ప్ ఎపిడి సుధీర్‌ను కలిసి మహిళ సంఘాలు చేస్తున్న వివిధ ఉత్పత్తులకు మార్కెంటింగ్ సౌకర్యం, ఉత్పత్తులకు బ్రాండింగ్, వివిధ ఉత్పత్తులకు వివిధ సంస్థలతో అనుసంధానం, బిజినెస్ ప్లాన్‌పై జిల్లా కేంద్రంలో అవగాహన కార్యక్రమం త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందుకోసం మహిళ స్వశక్తి సంఘాల వారు నిర్వహిస్తున్న యూనిట్ సభ్యులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహణ గూర్చి చర్చించడం జరిగిందన్నారు. ఇట్టి కార్యక్రమంపై త్వరలో విధి విధానాలు, వివరాలు తెలపడం జరుగుతుందని నిర్వాహకులు టి-లైఫ్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ఫౌండర్ ప్రెసిడెంట్ తాటిపర్తి దీపిక రెడ్డి, జిల్లా ప్రెసిడెంట్ పొన్నాల శిరీష, స్త్రీనిధి రిజనల్ మేనేజర్ ఆనందరావు, మహాత్మా గాంధీ నేషనల్ ఫెలో నవ్య, ఎపియం వోదెల గంగాధర్, సిసిలు రవీందర్, సాగర్, గంగారాం, సంతోష్, సిబ్బంది పద్మ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో ప్రపంచ ఆలోచన దినోత్సవ వేడుకలు




**జగిత్యాల టౌన్‌ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో స్కౌట్స్ అండ్ ఫౌండర్ లార్డ్ బుడేన్ పావేల్ జయంతిని పురస్కరించుకొని ప్రపంచ ఆలోచన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ కొలగాని మధుసూదన్, పాఠశాల డైరెక్టర్ జగిత్యాల స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ బియ్యాల హరి చరణ్‌రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా బియ్యల హరి చరణ్‌రావు మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం యొక్క గొప్పతనాన్ని, స్కౌటింగ్ యొక్క లక్ష్యం, స్కౌట్ వాగ్దానం, చట్టంపై ఆధారపడిన విలువ వ్యవస్థ ద్వారా యువకుల విద్యకు తోడ్పడడం, వ్యక్తులుగా స్వీయ-సంతృప్తి చెంది సమాజంలో నిర్మాణాత్మక పాత్రను పోషించడంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యొక్క పాత్ర గురించి తెలిపారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరి కొలగాని మధు సూధన్, మాట్లాడుతూ మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యొక్క పాత్ర చాలా అవసరమని అన్నారు. శివరాత్రి పండుగ సందర్భంగా భక్తులకు సేవ చేసిన జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ స్కౌట్స్ అండ్ గైడ్స్‌ని ప్రత్యేకంగా అభినందించారు. ముందుందు ఇంకా మంచి కార్యక్రమాల్లో పాల్గొని జిల్లాకి మంచి పేరు తేవాలని సూచించారు. స్కౌట్ మాస్టర్స్ భూమారెడ్డి, హరి కృష్ణ జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ స్కౌట్స్ అండ్ గైడ్స్ పాల్గొన్నారు.



# విద్య, వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే చెన్నమనేని

**చందుర్తి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ నిధులు కోటి 56 లక్షల రూపాయలతో నిర్మించే నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి బుధవారం రాత్రి జడ్పి చైర్పర్సన్ అరుణ రాఘవరెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా విద్య, వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందని గుర్తు చేశారు. గ్రామాల్లో హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణంతో పాటు ఎంబిబిఎస్ డాక్టర్ల నియామకం చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కార్పోరేట్



హాస్పిటళ్లకు కాలం చెల్లించిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 61 శాతం సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. పుట్టిన బిడ్డలకు కేసీఆర్ కిట్లు, నగదు పారితోషికం అందివ్వడం జరుగుతుందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మంత్రి కేటిఆర్ సహకారంతో జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. మన ఊరు మన బడి ద్వారా పల్లెల్లో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతున్నాయన్నారు. దేశంలోనే వైద్యంలో తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో నిలుస్తుందన్నారు. ఇందుకు నీతి అయోగ్ కమిటీ నిదర్శనం అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కృషిచేస్తామన్నారు. ఎల్లంపల్లి గోదావరి జలాలతో ధాన్యం రాశులతో గ్రామాలు కళకళలాడుతుందన్నారు. గడపగడపకు సీసీ రోడ్లు ఇతరత్రా అభివృద్ధి కార్యక్రమాలన్ని చేపడుతామన్నారు. నలుగురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులు, వికలాంగులకు ట్రై సైకిళ్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్‌బాబును శాలువాతో సన్మానించారు. అనంతరం లింగంపేట గ్రామంలో 20 లక్షలతో నిర్మాణం అయ్యే నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్, జడ్పిటిసి నాగం కుమార్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సింగిల్విండో చైర్మన్లు తిప్పని శ్రీనివాస్, జలగం కిషన్‌రావు, ఎంపిడివో రవీందర్, డిప్యూటీ తహసీల్దార్ లీల, అన్ని గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.